



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 282 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 30-1 -2026 పేజీలు-8 | వెల: రూ. 5.00



## గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం

- కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్

హైదరాబాద్-
విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో -మిగతా 2 లో




# కేసీఆర్‌కు నోటీసులు


**సిటీ పరిధిలో ఎక్కడికైనా వస్తాం**

### మాజీ సీఎం కేసీఆర్‌ను నేడు విచారణకు పిలిచిన సిట్



- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మరో తేదీ ఇవ్వాలన్న కేసీఆర్
- నేడు నిర్ణయం తీసుకుంటాం : సిట్ అధినేత సజ్జనార్
- కేసీఆర్‌కు నోటీస్‌పై రోజంతా హల్‌చల్
- ఈ కేసు సిల్లీ విషయం : కేసీఆర్

హైదరాబాద్-
గత రెండేండ్లుగా ఉత్కంఠ రేపుతున్న ఫోన్‌ట్యాపింగ్ కేసు దాదాపు పరాకాష్టకు చేరుకున్నది. ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు సిట్ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. విచారణ జరపడానికి మీరు(కేసీఆర్) ఎక్కడికి పిలిచినా వస్తామని, అయితే విచారణ జరిపే స్థలం హైదరాబాద్ సిటీ పరిధిలోనే ఉండాలని అందులో స్పష్టం చేశారు. -మిగతా 2 లో




## జీడీపీ వృద్ధిరేటు తగ్గుదల

- ద్రవ్యోల్బణం పెరుగుదల
- రూపాయి విలువ పతనమైనా.. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రతిబింబించదు
- 2026-27 ఆర్థిక సర్వే అంచనా
- పార్లమెంట్‌లో సర్వేను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ -
ఎగుమతులపై పెరుగుతున్న నియంత్రణలు అభివృద్ధి చెందిన దేశాల సాంకేతిక తిరస్కరణలు, కార్బన్ పన్ను విధానాల మధ్య దేశంలో స్వదేశీపై దృష్టి పెట్టడం అనివార్యం, అవసరం అని ఇది ప్రపంచీకరణ ముగింపును సూచిస్తుందని ఆర్థిక సర్వే పేర్కొంది. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ఇండియా-ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిందని, దీనివల్ల ఎగుమ తులు, పోటీతత్వం పెరగనున్నాయని అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా 2.0' పై దృష్టి కేంద్రీకరించి.. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, పునరుత్పాదక శక్తి రంగాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ పేమెంట్లు, ఫిన్‌టెక్, ఏఐ వినియోగం వేగంగా పెరుగుతూ ఇండియాను ప్రపంచస్థాయి టెక్ హబ్ గా మలుస్తున్నాయని అన్నారు.
సౌర, వాయు, హైడ్రోజన్ వంటి గ్రీన్ ఎనర్జీపై దృష్టి సారించి, స్థిరమైన వృద్ధికి అనుకూలంగా మద్దతు కొనసాగుతోందని చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల లో ఇండియా ఒకటిగా మారుతున్న తరుణంలో అధిక కొవ్వు, ఉప్పు, చక్కెర కలిగిన అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార పదార్థాల వినియోగం పెరుగుతుండటంపై ఆర్థిక సర్వే ఆందోళన వ్యక్తం చేసింది. ఉదయం నుంచి రాత్రి చివరి వరకు వాటి ప్రకటనలపై నిషేధం విధించాలని సూచించింది. పిల్లలలో పెరుగుతున్న ఊబకాయాన్ని తగ్గిస్తూనే, శిశువులు, పసిపిల్లల పాలు, పానీయాల మార్కెటింగ్‌పై పరిమితులను విధించాలని సూచించింది. "ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఐదేండ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో అధిక బరువు ప్రాబల్యం 2015-16లో 2.1 శాతం నుంచి 2019-21లో 3.4 శాతానికి పెరిగింది" అని సర్వే వెల్లడించింది. -మిగతా 2 లో



## అజిత్ పవార్‌కు కన్నీటి వీడ్కోలు..

- అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు
- ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి

ముంబై,
అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని -మిగతా 2 లో

## మేడారంలో కొలువుదీరిన వనదేవతలు

- నేడు దర్శనానికి పోటెత్తనున్న భక్తులు
- ముగిసిన సమ్మక్క ఆగమన ఘట్టం
- మంత్రులు పొంగులేటి, సీతక్క పర్యవేక్షణ



వరంగల్
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర 'మేడారం' మహా ఘట్టం చివరి అంకానికి చేరుకుంది. గురువారం సాయంత్రం చిలుకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకోవడంతో వనదేవతలందరూ కొలువుదీరినట్టయింది. -మిగతా 2 లో



## పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి

- స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానం అవలంబిస్తున్న తెలంగాణ
- నివాస ప్రాంతాల్లోని పరిశ్రమలతో భద్రత, ఆరోగ్య ప్రమాదాలు
- గాలి నాణ్యత పర్యవేక్షణకు రాష్ట్రంలో 40 కొత్త స్టేషన్లను ఏర్పాటు
- త్వరలో గాలి నాణ్యత డాష్ బోర్డులను ప్రారంభిస్తాం
- కాలుష్య ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు ప్రత్యేక బృందాలు
- గాలి నాణ్యత సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,
పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అందుకే ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానాన్ని అనుసరిస్తుందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ముందుకు వెళు తుందని అన్నారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి విభాగం లో 'గాలి నాణ్యత సూచీ మరియు గాలి నాణ్యత నిర్వహణ' అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా -మిగతా 2 లో

## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

- ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ
- రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య

న్యూఢిల్లీ,
పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తామూ మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ఃూష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య -మిగతా 2 లో





## ఇది విచారణ కాదు.. ప్రతీకారం

- న్యాయం కాదు రాజకీయ దురుద్దేశం
- కేసీఆర్‌కు సిట్ నోటీసులు దుర్మార్గం : కేటీఆర్

హైదరాబాద్-
ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులివ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది విచారణ కాదనీ, ప్రతీకా రమని తెలిపారు. ఇది న్యాయం కాదనీ, రాజకీయ దురుద్దేశమని పేర్కొన్నారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని వివరించారు. పదేండ్ల పాలనతో ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకున్నారని తెలిపారు. అనేక పథకాలతో -మిగతా 2 లో

## ఫిబ్రవరి 12న జేఈఈ మెయిన్-1 ఫలితాలు



### ముగిసిన పరీక్షలు

హైదరాబాద్,
జేఈఈ మెయిన్-1 ఫలితాలు ఫిబ్రవరి 12న విడుదలకానున్నాయి. వీలైతే 12కు ముందే ఫలితాలు వెల్లడించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ/ఎన్టీఏ భావిస్తున్నది. జేఈఈ మెయిన్-1 పరీక్షలు ఈ నెల 21న ప్రారంభమయ్యాయి. పేపర్-1 పరీక్షలు బుధవారంతో ముగియగా, పేపర్-2 పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఒకటి, రెండు రోజుల్లో ప్రాథమిక కీ, -మిగతా 2 లో

## అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదు

- టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, ఏఐల విషయంలో జాగ్రత్త పడాలి
- కేంద్రాన్ని హెచ్చరించిన ఆర్థిక సర్వే



న్యూఢిల్లీ -
వస్తువులు, సేవల విషయంలో అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. మరీ ముఖ్యంగా టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, ఏఐ, ట్రేడ్ కంట్రోల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. లేదంటే అమెరికా, చైనా దేశాల మధ్య భారత్ క్రాస్ ఫైర్ అవ్వక తప్పదని తెలిపింది. కేంద్ర బడ్జెట్ 2026 - 27 సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో 'ది ఎకనామిక్ సర్వే 2025 - 26' భారత్‌ను హెచ్చరించింది. అమెరికా, చైనాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఎకనామిక్ సర్వే ప్రకారం.. -మిగతా 2 లో

# కేసీఆర్‌కు నోటీసులు

మొదటి తరువాయి

అయితే తాను మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం విచారణకు హాజరు కాలేననీ, మరో తేదీ నిర్ణయించాలంటూ కేసీఆర్ సిట్ అధికారులకు లేఖ పంపించారు. దీంతో ఈ విచారణ మరో మలుపు తిరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు కేసీఆర్‌కు సిట్ నోటీసు ఇచ్చిన వ్యవహారంపై ఇటు అధికారుల్లోనూ, అటు బీఆర్ఎస్ వర్గాల్లోనూ చర్చోపచర్చలకు దారి తీసింది. 2024లో మార్చిలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్‌ట్యాపింగ్ కేసులో వరుసగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో సహా ఐదుగురు పోలీసు అధికారులను సిట్ విచారించింది. వీరి తర్వాత ఈ నెలలోనే 20, 23, 27 తేదీల్లో బీఆర్ఎస్ అగ్రనాయకులు హరీశ్‌రావు, కేటీఆర్, సంతోశ్‌రావులను సిట్ విచారించింది. వీరి విచారణలో తేలిన అంశాలు, గతంలో ఎస్ఐబీ ప్రభాకర్‌రావు మొదలుకొని ఇతర అధికారులతో సాగిన విచారణలో కేసీఆర్ పేరు ప్రస్తావనకు రావడంతో తాజాగా గురువారం బీఆర్ఎస్ చీఫ్‌కు సిట్ అధికారులు విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేశారు. నందినగర్‌లోని ఆయన నివాసానికి సిట్ ఏసీపీ వెంకటగిరి నోటీసు తీసుకెళ్లగా.. ఆ ఇంట్లో ఎవరూ లేరు. దీంతో అక్కడ ఉన్న కేసీఆర్ సహాయకుడికి నోటీసు అందజేశారు. సెక్షన్ 160 ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు హాజరుకావాలని అందులో కేసీఆర్‌ను కోరారు. విచారణ జరపడానికి మీరు(కేసీఆర్) ఎక్కడికి పిలిచినా వస్తామని పేర్కొన్నారు. అయితే విచారణ జరిపే స్థలం హైదరాబాద్ సిటీ పరిధిలోనే ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు.

ఎర్రవెల్లి ఫాంహౌజ్‌కు కేటీఆర్, హరీశ్‌రావు

కేసీఆర్‌కు సిట్ నోటీసు జారీ చేసిందన్న వార్తతో సిరిసిల్లలో ఉన్న ఆయన కుమారుడు కేటీఆర్, హైదరాబాద్‌లో ఉన్న హరీశ్‌రావులతో పాటు మరికొందరు బీఆర్ఎస్ నాయకులు



హుటాహుటిన ఎర్రవెల్లి ఫాంహౌజ్‌కు చేరుకొని కేసీఆర్‌తో సమావేశమయ్యారు. సిట్ ఇచ్చిన నోటీసుపై ఏ విధంగా స్పందించాలి అని వారు ఒకపక్క మంతనాలు జరుపుతుండగా.. మరోపక్క కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలన్న విషయమై సిట్ అధికారులు కూడా తర్జనభర్జన సాగించారు. ఒకదశలో నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలోనే విచారించాలనే యోచించిన సిట్ అధికారులు... అక్కడ భద్రతా వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణపై సంబంధిత అధికారులు వెళ్లి చేపట్టాల్సిన చర్యలపై దృష్టిసారించారు.

65 ఏండ్ల వయస్సు దాటడం, మాజీ ముఖ్యమంత్రితో పాటు ప్రతిపక్ష నేత కావడంతో కేసీఆర్‌ను స్టేషన్‌కు పిలిచి విచారిం చడం సరికాదనీ, ఎక్కడ విచారించాలన్నది ఆయన నిర్ణయానికే వదిలేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇక కేసీఆర్ నుంచి సమాచారం కోసం అధికారులు రాత్రి వరకు ఎదురు చూశారు. మరోవైపు సిట్ అధినేత సజ్జనార్ నేతృత్వంలో ఇతర అధికారులు కేసీఆర్‌ను ఏయే అంశాలపై విచారించాలనే విషయమై బంజా రాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో సమావేశమై చర్చించారు. కాగా రాత్రి 8 గంటల తర్వాత తాను శుక్రవారం విచారణకు హాజరు కాలేనంటూ సిట్ ఏసీపీ వెంకటగిరికి కేసీఆర్ నుంచి లేఖ అందింది.

నేడు(30న) మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ అనీ, ఆ రోజు తాను తన పార్టీ అభ్యర్థులకు ధ్రువపత్రాలను సంతకం చేసి అందించాల్సి ఉంటుందనీ, ఆ పనిలో బిజీగా ఉండటం వల్ల విచారణకు రాలేనని లేఖలో వివరించారు. మరోరోజు ఎప్పుడైనా పిలిస్తే విచారణకు హాజరవుతానని కేసీఆర్ ఆ లేఖలో పేర్కొన్నారు. తాను మాజీ ముఖ్యమంత్రిని, ప్రతిపక్ష నేతను కావడం వల్ల చట్టాన్ని గౌరవిస్తానని అన్నారు. అలాగే తన చిరునామా నందినగర్‌గాక ఎర్రవెల్లిలో ప్రస్తుతం తానుంటున్న ఫాంహౌస్‌నే తన నివాసంగా గుర్తించి ఇకపై ఎలాంటి నోటీసులున్నా అక్కడికే పంపాలని అధికారులను కోరారు. ఇక విచారణను కూడా తన ఎర్రవెల్లిలోని నివాసంలోనే జరపాలనీ, సెక్షన్ 160 సైతం 65 ఏండ్లు దాటిన వ్యక్తులను వారు కోరుకున్న చోటే విచారించాలని చెప్తుందని కేసీఆర్ ఉదహరించారు.

**మరో తేదీని నేడు నిర్ణయిస్తాం : సిట్ చీఫ్ సజ్జనార్**

30వ తేదీన విచారణకు తాను హాజరుకాలేనంటూ కేసీఆర్ పంపిన లేఖ తమకు అందిందని సిట్ అధినేత, నగర పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనార్ గురువారం రాత్రి వెల్లడించారు. ఈ విషయమై తాము సానుకూలంగా ఉన్నామనీ, శుక్రవారం తిరిగి కేసీఆర్‌ను ఏ రోజు విచారించేది నిర్ణయిస్తామని చెప్పారు. కాగా శనివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరు కావాలని కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది.

# జీడీపీ వృద్ధిరేటు తగ్గుదల


మొదటి తరువాయి

రూపాయి పతనంపై...

దేశాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న అంశం రూపాయి విలువ. గత నెలలో ఇది రికార్డు స్థాయిలో పడిపోయింది. చరిత్రలో మొదటిసారిగా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 92కు చేరింది. అయితే ఈ పరిణామం ఆర్థిక వ్యవస్థ పనితీరును ప్రతిబింబించడం లేదని ఆర్థిక సర్వే తెలిపింది. మరో మాటలో చెప్పాలంటే రూపాయి తన వాస్తవ సామర్థ్యానికి తగినట్లు లేదు' అని చెప్పుకొచ్చింది.

ఆన్‌లైన్ తరగతులను తగ్గించాలి

సోషల్ మీడియా యాక్సెస్ కోసం వయోపరిమితిని, ఆన్‌లైన్ తరగతులను తగ్గించాలని ఆర్థిక సర్వే పేర్కొంది. పిల్లలకు సోషల్ మీడియా నిషేధం విధించాలనే సూచనలను తీసుకుంటూ..డిజిటల్ వ్యసనాన్ని నివారించడానికి ఆన్‌లైన్ బోధనను




తగ్గించుకుంటూనే, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లకు వయస్సు ఆధారిత ప్రాప్యతను పరిగణనలోకి తీసుకోవాలని ఆర్థిక సర్వే పేర్కొంది. పిల్లల డిజిటల్ అలవాట్లను రూపొందించడంలో, ఆన్‌లైన్‌లో హానికరమైన కంటెంట్‌కు గురికాకుండా నిరోధించడానికి పిల్లలకు విద్యా కంటెంట్ యాక్సెస్ కోసం సరళమైన పరికరాలను ప్రోత్సహించడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషించాలని సర్వే సూచించింది. అదే విధంగా 8వ తరగతి దాటిన విద్యార్థులను నిలుపుకోవాల్సిన అవసరం ఉందని ఆర్థిక సర్వే నొక్కి చెప్పింది. ఓపెన్ స్కూలింగ్‌కు మద్దతు ఇచ్చింది. గ్రామీణ-పట్టణ పాఠశాల అసమానతలను, విధానపరమైన జోక్యాల అవసరాన్ని స్పష్టం చేసింది.

ఆర్టీఐపై పున :పరిశీలన అవసరం

దాదాపు రెండు దశాబ్దాల తరువాత ఆర్టీఐ చట్టాన్ని పున:పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆర్థిక సర్వే పేర్కొంది. పున :పరిశీలించడమంటే, దాని స్ఫూర్తిని నీరుగార్చడం కాదని తెలిపింది. ప్రపంచ ఉత్తమ పద్ధతులతో దానిని అనుసంధానం చేయడానికి, అభివృద్ధి చెందుతున్న అంశాలను చేర్చడానికి, దాని అసలు ఉద్దేశానికి పున:పరిశీలన అవసరమని తెలిపింది.

# పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి

మొదటి తరువాయి

హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు స్పష్టమైన, ఉన్నత లక్ష్యం ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం స్వచ్ఛమైన గాలి అన్నారు. నేడు తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటి, హైదరాబాద్ ఐటీ, లైఫ్ సైన్సెస్, తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగింది, ఈ అభివృద్ధి మనకు గర్వకారణం అని తెలిపారు.అదే సమయంలో ఇది మనపై బాధ్యతను కూడా మోపుతుంది అన్నారు. అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణను ఎదురెదురుగా నిలబెట్టలేం, అవి చేతులు కలిపి ముందుకు నడవాలి అని డిప్యూటీ సీఎం అన్నారు.÷ఎస్థిర అభివృద్ధి ద్వారా మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోందనీ తెలిపారు. అదే సమయంలో జలాశయాల పునరుద్ధరణ, సహజ వనరుల సంరక్షణ, గాలి నాణ్యత మెరుగుదలపై కూడా తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. ఎందుకంటే శుభ్రమైన గాలి లేకుండా జరిగే అభివృద్ధి నిజమైన ప్రగతి కాదు, అది కేవలం ఆలస్యమైన నష్టం మాత్రమే అని వివరించారు. గాలి నాణ్యత ఒక పర్యావరణ సూచీ మాత్రమే కాదు,అది ప్రజారోగ్య సూచీ, అది ఉత్పాదకత సూచీ మరియు అది ఆర్థిక సూచీ కూడా అన్నారు.2024 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ రిపోర్ట్' సహా ప్రపంచ స్థాయి అధ్యయనాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా చూపుతున్నాయి అని తెలిపారు. నేడు గాలి కాలుష్యం, అధిక రక్తపోటు తర్వాత, ప్రపంచంలో మరణాలకు రెండో ప్రధాన కారణంగా మారిందనీ, ప్రతి ఏడాది 80 లక్షలకు పైగా అకాల మరణాలకు ఇది కారణమవుతోంది అన్నారు. ఇది మన పిల్లలను, వృద్ధులను, పని చేసే జనాభాను తీవ్రంగా ప్రభావితం చేస్తోందనీ అన్నారు. ప్రపంచ బ్యాంక్ అధ్యయనం ప్రకారం, గాలి కాలుష్యం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా నాలుగు ట్రిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లుతోంది, అందుకే శుభ్రమైన గాలి గురించి మాట్లాడినప్పుడు, మనం మనుషుల జీవితాల గురించి,ఆర్థిక బలంపై, సామాజిక శ్రేయస్సు గురించి మాట్లాడుతున్నాం అన్నారు. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటిగా ఇప్పటికే గుర్తింపు పొందింది, ఇది మనందరికీ గర్వకారణం,కానీ అదే సమయంలో మన నగర వ్యవస్థలు కూడా అంతే వేగంగా పరిపక్వం చెందాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.తెలంగాణ ప్రభుత్వం లక్ష్యాధారితమైన, శాస్త్రీయమైన విధానాన్ని అనుసరిస్తోంది అందులో భాగంగా మొదటి అంశం పర్యవేక్షణ అన్నారు. 2024లో గాలి నాణ్యత పర్యవేక్షణ నెట్‌వర్క్‌ను రెట్టింపు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో 40 కొత్త స్టేషన్లను ఏర్పాటు చేశాం. దీని ద్వారా రియల్‌టైమ్, విశ్వసనీయ డేటా అందుతుందని తెలిపారు.2025లో రాష్ట్ర గాలి శుభ్రత కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. వాహనాలు, రోడ్డు ధూళి, నిర్మాణాలు, పరిశ్రమలు, బహిరంగ దహనం వంటి ప్రధాన కాలుష్య మూలాలను ఈ ప్రణాళిక పరిష్కరిస్తోంది. ఇది ఇప్పటికే అమలులో ఉందనీ తెలిపారు.

## అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదు

మొదటి తరువాయి

ప్రపంచ రాజకీయాల్లో చైనా, అమెరికా దేశాల మధ్య గట్టి పోటీ నడుస్తోంది. చైనాను అన్ని రంగాల్లో వెనక్కు తోసేయాలని అమెరికా.. అమెరికాను అన్ని రంగాల్లో వెనక్కు తోసేయాలని చైనా పావులు కదుపుతున్నాయి. అమెరికా ఆధిపత్యం సాగిస్తున్న రంగాలపై చైనా దృష్టి సారించింది. అమెరికా కూడా అదే పని చేస్తోంది. ఒకే విధమైన ఆలోచనలు ఉన్న దేశాలను కలుపుకొని సెక్యూర్ ఏఐ ఎకోసిస్టమ్‌ను తయారు చేయాలని అమెరికా చూస్తోంది. సాధారణంగా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, క్రిటికల్ ఏపీఐలు, సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో ఆధిపత్యం కొనసాగిస్తున్న దేశాలే ప్రపంచ రాజకీయాల్లో పవర్‌ను కలిగి ఉంటాయి. భారత్ ఈ రెండు దేశాలపై ఆధారపడటం తగ్గించాలి. వస్తువులు లేదా సేవల విషయంలో ప్రత్యామ్నాయం లేని దేశంగా తప్పకుండా ఎదగాల్సిన అవసరం ఏంతైనా ఉంది. అలా చేయకపోతే ప్రపంచ రాజకీయాల్లో భారత్ పట్టు కోల్పోతుంది. అమెరికా, చైనాల మధ్య జరిగే గొడవల వల్ల భారత్ ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. చైనా గనుక దిగుమతులపై ఆంక్షలు విధించినా లేదా ధరల్ని పెంచినా దాని ప్రభావం భారత తయారీ రంగంపై తీవ్రంగా ఉంటుంది.

## ఇది విచారణ కాదు.. ప్రతీకారం

మొదటి తరువాయి

తెలంగాణను అభివృద్ధిపథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్ అని వివరించారు. అడ్డగోలు హామీలు, అబద్ధాల పునాదుల మీద అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నోటీసులిస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ ప్రజల్లో గుండెల్లో నిలిచిన నాయకుడనీ, నోటీసులు, బెదిరింపులో చరిత్రను చెరిపేయలేరని తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండించారు. ప్రజలపక్షాన వారి గొంతుక గా ఈ అన్యాయపాలనపై పోరాటం కొనసాగిస్తా మని తెలిపారు. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదనీ, ప్రజల తీర్పుతోనే రాస్తారని స్పష్టం చేశారు.

## గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం

మొదటి తరువాయి

నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేధస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

## అజిత్ పవార్‌కు కన్నీటి వీడ్కోలు..

మొదటి తరువాయి

విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఏపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. అయితే ఈ అనుమానాలను శరద్ పవార్ తోసిపుచ్చారు.

## మేడారంలో కొలువుదీరిన వనదేవతలు

మొదటి తరువాయి

ముందుగా సమ్మక్కను సాయంత్రం 7:15 గంటలకు ప్రధాన పూజారి కొక్కర్ల కిష్టయ్య తీసుకొస్తూ చిలకలగుట్ట దిగగానే జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథన్ కేకన్ గాలిలో కాల్పులు జరిపి స్వాగతం పలికారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్, అధికార యంత్రాంగం ఆదివాసీ ప్రజా ప్రతినిధుల మధ్య, పోలీసులు భారీ బందోబస్తు నడుమ సమ్మక్క ఆగమనం ప్రారంభమైంది. సమ్మక్కను వడ్డెలు తీసుకొస్తుండగా మహిళల నృత్యాలు, శివసత్తుల పూనకాల నడుమ ఈ కార్యక్రమం కొనసాగింది. రహదారికి అడ్డంగా కోళ్లు, గొర్రెలను బలిస్తూ స్వాగతం పలికారు. కాగా, నేడు(శుక్రవారం) తల్లుల దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరడం తో భక్తుల రద్దీ అధికంగా ఉండనుంది. భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర మంత్రులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. పొంగులేటి, అడ్లూరి గురువారం ఉదయం బైక్‌లపై ప్రయాణించి జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్‌తో కలిసి జంపన్న వాగు వద్ద భక్తుల స్నాన ఘట్టాలను, పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, తప్పిపోయిన వారి కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు తగు సూచనలు చేస్తూ పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. అలాగే, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం మేడారం చేరుకున్నారు. వారికి రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డోలు, డప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు తులాభారం వేయించుకున్నారు. కిషన్ రెడ్డి 75 కేజీలు, జువల్ ఓరం 86 కేజీల బంగారాన్ని అమ్మవార్లకు మొక్కుగా సమర్పించుకున్నారు.

## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

మొదటి తరువాయి

ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్దిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ది పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

## ఫిబ్రవరి 12న జేఈఈ మెయిన్-1 ఫలితాలు

మొదటి తరువాయి

విద్యార్థుల రెస్పాన్స్‌షీట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఫైనల్ కీ ఖరారుచేసి, ఫిబ్రవరి 12 లోపు ఫలితాలు విడుదల చేయాలన్న ఆలోచనలో ఎన్టీఏ వర్గాలు ఉన్నాయి. ఈ పరీక్షలకు 13.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, 95% మంది హాజరై ఉంటారని అంచనా.

# టిడబ్ల్యూజేఎఫ్ నాగర్‌కర్నూలు జిల్లా మహాసభలో అధ్యక్షుడిగా దూమర్ల భాస్కర్ ఎన్నిక

**అమ్రాబాద్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ నాలుగవ జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో దూమర్ల భాస్కర్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు కేవలం పోరాటాల ద్వారానే సాధ్యమని, ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల తలరాతలు మారలేదని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ల విషయంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఎలాంటి షరతులు లేకుండా హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు ఇవ్వాలని







డిమాండ్ చేశారు.ఈ మహాసభలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దూమర్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా రవికాంత్ పులిజాల, కోశాధికారిగా బోడ పాండు, ఉపాధ్యక్షుడిగా నాగయ్య, సహాయ కార్యదర్శిగా మంత్రాల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పద్మనాభరావు, బాలకృష్ణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కుడితాడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించిన ఆమె, హెల్ప్‌డెస్క్, పోలీస్ బందోబస్తు, సిబ్బంది విధులను సమీక్షించారు. అభ్యర్థుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి, టీ.పోల్ యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో



పనిచేయాలని, సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు.కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, సీసీ కెమెరాల ద్వారా విధులను పర్యవేక్షించాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24 గంటలు షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యమైన సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు.చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కూడా ఆమె పరిశీలించారు. హెల్ప్‌డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో జిల్లా కేంద్రానికి రిపోర్టులు పంపాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరగాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మను పలు ప్రాంతాలలో దర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**కరీంనగర్/ హుస్నాబాద్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.జాతర సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, వనదేవతల ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధి వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని, పేదల కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని ప్రార్థించారు.తరువాత కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేకుర్తి గ్రామంలో కూడా సమ్మక్క సారలమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భీమదేవరపల్లి మండలం ములకనూరు గ్రామంలో కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ సమ్మక్క సారలమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. స్థానిక నాయకులు కలిసి జాతర ఘనంగా నిర్వహించారు. గద్దెలపైకి అమ్మవార్లు వచ్చే ముందు ఫైరింగ్ సంప్రదాయం ఇక్కడ 20 సంవత్సరాల క్రితం వరకు కొనసాగిందని, భక్తుల మనో విశ్వాసం, సంప్రదాయంగా ప్రభుత్వం అనుమతితో ఈరోజు కూడా కొనసాగుతోందని మంత్రి తెలిపారు. లక్షలాది భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారని, ఈ ప్రాంతమంతా సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. భీమదేవరపల్లి, ఎలకతుర్తి మండలాల రైతులు, అంజి వర్గాల ప్రజలు మంచిగూడాలని, సంక్షేమ పథకాలు కింది స్థాయి ప్రజల వరకు ఎలాంటి ఆటంకం లేకుండా చేరాలని, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు అమలు చేసే శక్తిని ప్రభుత్వం పొందాలని అమ్మవారిని కోరుకున్నారు.

# కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల నామినేషన్ దాఖలు

**కల్వకుర్తి, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఏడో వార్డులో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర



పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు సిమ్మూల శ్రీకాంత్ రెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీఐ కమిషనర్‌ను కలిసిన బాబురామ్ నాయక్

**కొండమల్లేపల్లి , జనవరి29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్‌ను సమాచార హక్కు సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం




పెంచడానికి తమ సొసైటీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రజలకు చట్టం పట్ల అవగాహన కల్పించడంలో కమిషన్ అందిస్తున్న సహకారం విశేషమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సమాచార హక్కు చట్టాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని కమిషనర్‌ను కోరారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.బల్మూర్ మండలం బాణాల గ్రామంలో పాఠశాల నూతన భవనం ప్రారంభించి, డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శివాలయం వద్ద నవగ్రహ ప్రతిష్ట పనులకు కూడా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన సన్మానం జరిగింది.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, గ్రామ సర్పంచ్ దేశ్య నాయక్, డీసీసీ కార్యదర్శి కషన్న యాదవ్, ఎంఆర్ఓ శ్రీకాంత్, ట్రైబల్ హెల్పర్ సత్యనందన్, ఏటిడిఓ నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు రఘు మషన్న, రాంబాబు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు




**పెద్దపల్లి, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పెద్దపల్లి జిల్లా గాయత్రి డిగ్రీ మరియు పి.జీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హనుమంతుని పేటలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో సేవలు అందించారు.పోలీసు శాఖకు తోడ్పాటుగా భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, రక్షణ చర్యలు చేపట్టడం వంటి పలు సేవలు అందించారు. దర్శనానికి వచ్చిన భక్తులు విద్యార్థుల సేవలను అభినందించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ మల్లేష్, ఏఎస్ఐ తిరుపతి, జాతర కమిటీ చైర్మన్ సుధాకర్ రావు, కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవిందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ. సమద్, అధ్యాపక బృందం విద్యార్థుల సేవలను ప్రశంసించారు.

# తాటి చెట్టు నుంచి జారిపడి గీత కార్మికుడు గాయపాటు



**హుస్నాబాద్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన సుధాగోని సుదర్శన్ పెద్ద గౌడ్ తాటి చెట్టు ఎక్కి కిందపడడంతో గాయపడ్డాడు. సేఫ్టీ మోకు లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయని, గౌడన్నలు తమ ప్రాణాలను రక్షించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు రక్షణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు అందించాలని స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించాలని గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు సుదగోని రాజు గౌడ్ కోరారు. గాయపడిన సుదర్శన్‌కు మంత్రి ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# తాటి చెట్టు నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**హుస్నాబాద్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు సుధగోని సుదర్శన్ పెద్ద గౌడ్ (58) తాటి చెట్టెక్కి దిగే సమయంలో ప్రమాదవశాత్తు జారి కిందపడిపోయాడు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన కరీంనగర్‌లోని రేనీ హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ హాస్పిటల్‌కు చేరుకొని బాధితుడి పరిస్థితిని పరామర్శించారు. డాక్టర్ల ప్రకారం సుదర్శన్ గౌడ్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమై ప్రభుత్వ సహాయాన్ని కోరుతున్నారు.

# విజయవంతంగా ముగిసిన సూర్యనమస్కారల పోటీలు



**కరీంనగర్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రథ సప్తమి సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్‌లో వారం రోజుల పాటు సూర్యనమస్కారాల సప్తాహం నిర్వహించారు. ముగింపు రోజున జరిగిన పోటీలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. బొజ్జ అక్షిత 1656 సూర్యనమస్కారాలతో మొదటి స్థానం, మనుపాటి ప్రియహర్షిణి 1655 సూర్యనమస్కారాలతో రెండవ స్థానం, బూత్కూరి లసిక 1654 సూర్యనమస్కారాలతో మూడవ స్థానం సాధించారు. విజేతలకు పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, న్యాయవాది భీమనాథుని రజిని, డాక్టర్ జి. శ్వేత బహుమతులు అందజేశారు. స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. హైట్, వెయిట్, రక్తపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేతతో పాటు ల్యాబ్ టెక్నీషియన్ అరుణ్, నర్స్ దివ్య, ఫార్మసిస్ట్ రాజేష్ పాల్గొన్నారు. పాఠశాల తరఫున కార్యదర్శి కోల అన్నారెడ్డి, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో గంగుల కమలాకర్

**కరీంనగర్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ 47వ, 21వ డివిజన్ల బిఆర్ఎస్ అభ్యర్థులు చల్ల స్వరూప రాణి, చల్ల హరిశంకర్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాంనగర్లోని సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, డప్పు చప్పుల మధ్య భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1650 కోట్ల రూపాయలతో నగరాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఎన్నికల కోసం మాత్రమే వచ్చే నాయకుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ పాలనలో విఫలమయ్యాయని, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పుట్టిందని,



రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని అన్నారు. డిప్యూటీ మేయర్గా స్వరూప రాణి, హరిశంకర్ డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేశారని, వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా అంకాలపు రాజు ఎన్నికైన సందర్భంగా గంగుల కమలాకర్ ఆయనను, కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. అంకాలపు రాజు మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన గంగుల కమలాకర్, జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు జిట్టవేణి పరుశు రాములు, జనరల్ సెక్రటరీ శ్రీపతి కళ్యాణ్ కుమార్, యూత్ అధ్యక్షుడు జిట్టవేణి ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ కటకం నటరాజు, ఇతర నాయకులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## కుంభమేళా జరిగే సమయంలో నామినేషన్లపై సర్దార్ రవీందర్ సింగ్ విమర్శలు



**కరీంనగర్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌పై తీవ్ర విమర్శలు చేశారు. జనవరి 28 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఫలితాలు వెలువడనున్నాయని గుర్తుచేస్తూ, మేడారం మహా జాతర రోజుల్లోనే నామినేషన్లు స్వీకరించడం అన్యాయమని అన్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన సమ్మక్క-సారలమ్మ జాతర సమయంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం గిరిజనులపై చిన్నచూపు అని అభివర్ణించారు. ఐదు రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు మేడారం చేరుతారని, ఇలాంటి సమయంలో ప్రజలు నామినేషన్లు ఎలా వేయగలరని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కీలుబొమ్మలా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ముందుగానే ప్రకటించిన జాతర తేదీలను పరిగణనలోకి తీసుకోకుండా షెడ్యూల్ విడుదల చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. గిరిజనులు, బడుగుబలహీన వర్గాలు పోటీ చేయకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పండుగల సమయంలో నిర్వహించవద్దని, ప్రతి ఒక్కరికి పోటీ చేసే హక్కు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# రంజాన్ మాసం సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి

### అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే




**కరీంనగర్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాబోయే నెల 17 నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసం సందర్భంగా జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ, సామూహిక నమాజ్ జరిగే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాగునీరు, వీధిలైట్లు, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ వంటి మౌలిక వసతులు సమకూర్చాలని తెలిపారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, రద్దీ ఎక్కువగా ఉండే ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్, అదనపు డిసిపి వెంకటరమణతో పాటు మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పులి సంచారం తస్మాత్ జాగ్రత్త



**హుస్నాబాద్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కనపేట మండలంలోని మాన గుబ్బడి గ్రామం సమీప బంజారాహిల్స్ గుట్ట వద్ద తెల్లవారుజామున పులి సంచారం కనిపించినట్లు సమాచారం. స్థానికుడు జి.రమేష్ గమనించి వెంటనే ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు సమాచారం అందించారు. అధికారులు అక్కడికి చేరుకుని పులి నడిచిన పాదముద్రలను పరిశీలించి, గత 15 రోజులుగా ఆ పరిసర ప్రాంతంలో సంచరిస్తోందని తెలిపారు. గౌరవెల్లి గ్రామం పక్కన గుబ్బెడి సమీపంలో చిరుత పులి కూడా కనిపించినట్లు ఫారెస్ట్ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా ఇద్దరు, ముగ్గురు కలిసి వెళ్లాలని సూచించారు. గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, గుబ్బడి, గౌరవెల్లి, బంజారాహిల్స్, కుందనానిపల్లి, చౌటకుంట, సేవాలాల్ తండా ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా పులి లేదా చిరుత కనిపిస్తే వెంటనే ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు సమాచారం ఇవ్వాలని, ఈ నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు: 9533572181. ఈ విజ్ఞప్తిని సేవాలాల్ తండా సర్పంచ్ జరుపుల సునీత రాజు నాయక్ ప్రజలకు తెలియజేశారు.

## బాలసదనం పిల్లలను దత్తత తీసుకున్న హైదరాబాద్ దంపతులు



**కరీంనగర్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న ఏడేళ్ల బాలికను హైదరాబాద్‌కు చెందిన దంపతులు దత్తత తీసుకున్నారు. అలాగే, కరీంనగర్ అర్బన్ పరిధిలోని గోపాల్‌పూర్‌కు చెందిన పిల్లలు లేని దంపతులు తమ సమీప బంధువుల నుండి 13 ఏళ్ల బాలుడిని చట్టబద్ధంగా దత్తత తీసుకున్నారు. ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు తప్పనిసరిగా చట్టబద్ధమైన విధానంలోనే దత్తత తీసుకోవాలని సూచించారు. రక్తసంబంధీకుల నుండి లేదా బాలసదనాల నుండి దత్తత కోరుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్ధాన పర్వీన్, సిడబ్ల్యుసి సభ్యులు కళింగ శేఖర్, విజయ్ కుమార్, ఎల్.పి.ఓ రాజు, మిషన్ వాత్సల్య సిబ్బంది తిరుపతి, సాధినేని రమేష్, కవిత, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఆశావహులతో మంత్రుల ముఖాముఖి సమావేశం





కరీంనగర్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కరీంనగర్ డిసిసి కార్యాలయం ఇందిరా గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ టికెట్ ఆశావహులతో ముఖాముఖి సమావేశం జరిగింది. చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ నాయకులు పాల్గొన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయడమే తమ లక్ష్యం అని, గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియలో అందరూ ఒకే మాట మీద ఉంటారని తెలిపారు. సమన్వయంతో ముందుకు సాగి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయమని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కార్యకర్తల కష్టాన్ని గుర్తించి మున్సిపల్ ఎన్నికల తర్వాత నామినేటెడ్ పదవుల్లో వారికి న్యాయం చేస్తుందని తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిన అవసరం ఉందని, అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళు_న్నామని, ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ర్యాలీ





**గంగాధర,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఘర్షకుర్తిలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. గంగాధర ఎస్ఐ ఆధ్వర్యంలో సరస్వతి హైస్కూల్ విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మిట్టపెల్లి రాజశేఖర్, ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ప్రిన్సిపల్ మాధవి ఈ వివరాలను వెల్లడించారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర వాలంటరీలకు టీషర్టుల పంపిణీ



**గంగాధర, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్‌లో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా వాలంటరీలకు టీషర్టులు పంపిణీ చేశారు. మధురానగర్ మహేశ్వర మెడికల్ ఑ జనరల్ స్టోర్స్ గుండ సందీప్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ, పాలకవర్గ సభ్యుల ద్వారా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. జాతర నిర్వహణలో సహకరిస్తున్న వాలంటరీలకు ఈ టీషర్టులు అందజేయడం పట్ల ఆలయ కమిటీ తరఫున గుండ సందీప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



చల్లగా చూడు తల్లి మొక్కులు చెల్లించుకుంటున్న చిన్నారులు

## మున్సిపల్ ఎన్నికలపై స్వామి వివేక్ పటేల్ విమర్శలు



**పెద్దపల్లి, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఆయన మండిపడ్డారు. ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోలేక రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగంగానే సిట్ ద్వారా నోటీసులు జారీ చేయించారని ఆరోపించారు. సిట్ రేవంత్ రెడ్డి చెప్పినట్లు నడుస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిరోజూ ఒకరికి నోటీసులు జారీ చేస్తూ కుట్రలు చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఉద్యమ చరిత్రను చెరిపివేయాలని ఇలాంటి ప్రయత్నాలు చేస్తే తెలంగాణ అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, రాజకీయ వేధింపులకు భయపడబోమని, న్యాయపోరాటంతో పాటు ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ అన్యాయపాలనపై పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా ఆర్యవైశ్య సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మంచాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచాల సిఐ, ఎస్సై, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు హాజరయ్యారు. జిల్లా కోశాధికారి వనపర్తి బద్రీనాథ్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచమల్ల ప్రవీణ్ పాల్గొని సంఘం కార్యకలాపాలను అభినందించారు. మిగతా గ్రామాల నుండి వచ్చిన ఆర్యవైశ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘానికి మద్దతు తెలిపారు.

## మున్సిపల్ అధికారుల బలవంతపు వసూళ్లపై విమర్శలు



**హుస్నాబాద్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ అధికారులు నీటి పనుల పేరుతో బలవంతపు వసూళ్లు చేస్తున్నారని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇంటి పనుల ద్వారానే నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వాలని, నీటి పనుల బిల్లులను వెంటనే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు తెలిపారు. చిల్లర రశీద్ పేరుతో 500 రూపాయలు వసూలు చేస్తూ, ఇప్పటి వరకు మెయింటెనెన్స్ పేరుతో 7800 రూపాయలు వసూలు చేయడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల పేరుతో వసూళ్లు చేస్తున్నా, దానికి సంబంధించిన జీవో చూపించడం లేదని విమర్శించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఇంటి పన్ను తప్ప నీటి పనులు వసూలు చేయలేదని, ఇప్పుడు ఎందుకు వసూలు చేస్తున్నారో కమిషనర్ సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అభ్యర్థులపై భారం మోపేలా ఈ చర్యలు ఉన్నాయని, వెంటనే నీటి పనులను ఉపసంహరించాలని వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎన్నికల్లో ఆసక్తి ఉన్న వైశ్యులను ప్రోత్సహించాలి

- చిదుర సురేష్



**కరీంనగర్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ కార్పొరేటర్‌గా పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న వైశ్యులకు బీజేపీ బీఫామ్ టికెట్ ఇవ్వాలని కోరుతూ వైశ్య సేవకేంద్రం జిల్లా అధ్యక్షుడు చిదుర సురేష్ ఆధ్వర్యంలో బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నగునూరి రాజేందర్, ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, కోశాధికారి ముస్త్యల రమేశ్ పాల్గొన్నారు. సానుకూల సర్వే రిపోర్ట్ ఆధారంగా మద్దతు ఇస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సందడిగా మారిన మున్సిపల్ కార్పొరేషన్



**కరీంనగర్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల రెండో రోజు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సందడిగా మారింది. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ, టిఆర్ఎస్ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## నేడు శివపల్లిలో సివిల్‌రైట్స్ డే

**ఎలిగేడు, జనవరి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మండలంలోని శివపల్లిలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు సివిల్‌రైట్స్ డేను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ యాకయ్య తెలిపారు. మండలంలోని సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధి హామీ చట్టంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శలు



**కరీంనగర్ జిల్లా మానకొండూర్ జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన 'వికసిత భారత్ గ్యారెంటీ వి బి జి రామ్ జీ - 2025' చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడం దారుణమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. పని దినాల పెంపు, గ్రామ స్వరాజ్య బలోపేతమే లక్ష్యంగా ఈ చట్టం ప్రవేశపెట్టబడిందని, కేవలం 'రామ్' అనే పేరు ఉన్నందుకే కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు. మానకొండూరులో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టించే దుష్ప్రచారం చేస్తోందని, కేంద్రం చేపడుతున్న ప్రతి మంచి పనికి అడ్డుపడటమే ఆ పార్టీ అలవాటుగా మారిందని అన్నారు. మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ కాంగ్రెస్ వాటిని వ్యతిరేకించిందని, దేశ ప్రజలు ఇప్పటికే ఆ పార్టీని తిరస్కరించారని పేర్కొన్నారు. విబిజిరామ్ చట్టం ద్వారా కూలీలకు ఏటా 125 రోజుల పని గ్యారెంటీ, 15 రోజుల్లోపే వేతనాలు ఖాతాల్లో జమ, ఉపాధి హామీ బడ్జెట్‌ను రూ. 86 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంపు, తెలంగాణకు అదనంగా రూ. 346 కోట్ల నిధులు కేటాయించబడినట్లు వివరించారు. డిజిటల్ హాజరు ద్వారా అవినీతికి తావులేకుండా అర్హులైన కూలీలకు సరైన వేతనం అందుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004--2014 మధ్య కేవలం రూ. 1.89 లక్షల కోట్లే ఉపాధి పనులకు కేటాయించగా, మోడీ ప్రభుత్వం 2014--2024 మధ్య రూ. 8 లక్షల కోట్లను కేటాయించిందని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, మౌలిక వసతుల కల్పనకు ఈ చట్టం దోహదపడుతుందని, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని గ్రామ గ్రామాన బీజేపీ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కందిరాజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, జిల్లా కన్వీనర్ కరివేద మహిపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, మియపురం లక్ష్మణచారి, సోన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్, బొగ్గుల రమేష్, వార్డు సభ్యులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, పోచంపల్లి శ్రీనివాస్, మీసా రమణయ్య, కొంద్ర వరప్రసాద్, మాదాసు కుమార్, మీసా రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ పై వ్యవసాయ అధికారుల సూచనలు



**అమ్రాబాద్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల వ్యవసాయ అధికారి డాక్టర్ జి. మహేష్ రెడ్డి రైతులకు యూరియా బుకింగ్ విధానం గురించి వివరించారు. ఇటీవల ప్రారంభించిన యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు పూర్తి అవగాహన లేక కొంత గందరగోళం ఏర్పడిందని, అందువల్ల పంపిణీకి కొంత ఆలస్యం జరిగినట్లు తెలిపారు.రైతుల ఫోన్ నంబర్లు తప్పనిసరిగా ఏఈఓ వద్ద అప్డేట్ చేయాలని సూచించారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న తర్వాతనే యూరియా కొనుగోలు చేయాలని, వెంటనే తీసుకోవాల్సిన అవసరం లేదని, బుకింగ్ చేసిన 24 గంటలలోపు ఎప్పుడైనా తీసుకోవచ్చని తెలిపారు.రైతులు ఈ లింక్ ద్వారా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు: యూరియా బుకింగ్ యాప్ వ్యవసాయ శాఖ సూచనలను పాటించి, యాప్ ద్వారా బుకింగ్ చేసి సౌకర్యవంతంగా యూరియా పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు.కలెక్టర్ కార్యాలయం నుండి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె, ఫిబ్రవరి 1 నుండి 20 వరకు ప్రతి గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1916 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏఈఈలు పాల్గొన్నారు.

## ఐఏఎస్ హోదా పొందిన రెవెన్యూ అధికారి

- డిఆర్‌ఓ వెంకటేశ్వర్లు



**కరీంనగర్ జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇటీవల పదోన్నతి పొంది ఐఏఎస్ హోదా పొందిన కరీంనగర్ జిల్లా రెవెన్యూ అధికారి బి. వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, డిఆర్‌ఓ వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలతో ఎమ్మెల్యే వంశీకృష్ణ సమావేశం

**ఉప్పునుంతల ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉపాధి హామీ పథకం పేరు మార్పు నేపథ్యంలో కూలీల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఉప్పునుంతల మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై కూలీలకు అవగాహన కల్పించనున్నారు.కూలీలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, అలాగే మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం 8:30 గంటలకు స్థానిక రైతు వేదిక వద్దకు చేరుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పిలుపునిచ్చారు.

## సిఎం కప్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తహశీల్దార్

హనుమంతుశ్రీనివాస్ గౌడ్.



**దేవరకొండ జనవరి 29. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం సిఎం కప్ టోర్నమెంటును తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్, చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడలను ప్రారంభించి ఈ క్రీడల యొక్క ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు.ఈ టోర్నమెంట్లో విజేతలను నియోజకవర్గస్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుంది. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గుండ్లపల్లి బాలకృష్ణ , మండల విద్యాధికారి గౌప్య నాయక్ , స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు తిరుపతయ్య ,టిజిఎంఎస్ ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి , స్థానిక పంచాయతీ సెక్రెటరీ , సర్పంచ్ నల్లగంతుల రవి , ఉప సర్పంచ్ కౌసర్ రషీద్, మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ




**దమ్మాయిగూడ, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దమ్మాయిగూడలో నివసిస్తున్న నిరుపేద దివ్యాంగుల కుటుంబానికి గురువారం నాడు నిత్యావసర సరుకులు అందించారు. తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో పవన్ బాబు మోహన్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ట్రస్ట్ చైర్మన్ బాబు మోహన్, కో ఆర్డినేటర్ భానుప్రియ చేతుల మీదుగా సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ జుట్టు రాజు అనే దివ్యాంగుడు సెక్యూరిటీ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని, ఆయన తండ్రి జుట్టు లక్ష్మణ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమాచారం అందగానే ట్రస్ట్ వెంటనే స్పందించి కుటుంబానికి నిత్యావసరాలు అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. దివ్యాంగుల తరఫున ట్రస్ట్ కో ఆర్డినేటర్ భానుప్రియకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అట్టహాసంగా గోపు మల్లారెడ్డి నామినేషన్



**కరీంనగర్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గురువారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. అలుగునూరు నుంచి ఎన్టీఆర్ విగ్రహం, కోతి రాంపూర్, కమాన్ చౌరస్తా మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు భారీ ర్యాలీ సాగింది.ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, గోపు మల్లారెడ్డిని గెలిపించడం ద్వారా ప్రజలు మార్పుకు నాంది పలకాలని కోరారు. అలుగునూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఇకపై ఆ బాధ్యతను మల్లారెడ్డికి అప్పగించాలని అన్నారు.డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ మల్లారెడ్డి పట్టుదలతో పనులు సాధించగలిగే సత్తా ఉన్న నాయకుడని, ఆయన గెలిస్తే గ్రామం మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యగిరీంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**కరీంనగర్ జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు మంగళశాసనాలు అందజేసి ఆశీర్వచనాలు చేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్టు తెలిపారు. మహోత్సవం కోసం ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దిన పాలకవర్గాన్ని ఆయన అభినందించారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరం రాజిరెడ్డి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మాజీ టెంపుల్ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, సర్పంచులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 సార్వత్రిక భవన నిర్మాణ కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలి

**కరీంనగర్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల మూడు చట్టాలను రద్దు చేసి సోషల్ సెక్యూరిటీ కోడ్‌లో చేర్చుడం వల్ల వెల్ఫేర్ బోర్డు పథకాలు నిర్వీర్యం అవుతున్నాయని, లేబర్ అధికారుల ద్వారా కాకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు నిధులను అప్పగించే విధానాన్ని నిరసిస్తూ భవన నిర్మాణ కార్మికులు ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొననున్నట్లు ప్రకటించారు.జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్‌కు సమ్మె నోటీసును తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో అందజేశారు.యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, కూలీలపై కక్షతో లేబర్ కోడ్స్, వీబీ జి రామ్ జీ చట్టం తీసుకువచ్చిందని విమర్శించారు. నిర్మాణ రంగంలో పెద్ద



కంపెనీలకు రాయితీలు, బెల్ అవుట్ ప్యాకేజీలు ప్రకటించడం వల్ల చిన్న కంపెనీలు నాశనం అయ్యాయని, పనులు లేక అనేక మంది ఆకలి చావులు చస్తున్నారని తెలిపారు. ముడి సరకులు కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల సామాన్యుడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని పేర్కొన్నారు.ఈ సమ్మెలో ప్రతి నిర్మాణ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కదిరే రమేష్, జిల్లా కోశాధికారి వట్టి జగదీష్, జిల్లా నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## మహనీయుల చిత్రపటాలు ఆవిష్కరించిన మంత్రి పున్నం ప్రభాకర్



**హుస్నాబాద్ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలం గునుకులపల్లె గ్రామపంచాయతీ స్టోర్ రూమ్‌లో మహనీయుల చిత్రపటాలు రెండేళ్లుగా నిర్లక్ష్యంగా మూలుగుతున్నాయి. నూతన గ్రామపంచాయతీ ప్రారంభం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 30 చిత్రపటాలను చైర్మన్, సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథ్ రెడ్డి అందజేశారు.అయితే అప్పటి నుంచి నేటి వరకు వాటిని గోడలపై అమర్చకుండా స్టోర్ రూమ్‌లోనే ఉంచడం గమనార్హం. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా చిత్రపటాలను బయటకు తీయకపోవడం ప్రజల్లో ఆవేదన కలిగించింది.మహనీయుల చిత్రపటాలను విస్మరించడం జాతీయ నేతలకు అవమానమని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ట్రస్టు ప్రతినిధులు ఇది యాదృచ్ఛికమా లేక కావాలనే చేస్తున్నారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా మహనీయులను గౌరవించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అజయ్ క్రాంతి కొనసాగింపు



**పెద్దపల్లి ,జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవిపై నెలకొన్న వివాదానికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ముగింపు పలికింది. జనవరి 28, 2026న బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేస్తూ పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అజయ్ రామ్ సింగ్ కొనసాగాలని స్పష్టం చేసింది.ఇకపై బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించబడింది. తెలంగాణ బార్ కౌన్సిల్ అధ్యక్షునిగా లకిడి భాస్కర్‌ను నియమిస్తూ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసినట్లు వెల్లడించారు.ఈ విషయమై పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు ప్రెస్ మీట్ నిర్వహించి ఆర్డర్ వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఠాగూర్ అజయ్ కాంత్ సింగ్, జనరల్ సెక్రటరీ కోటగిరి వాసు, సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి, జి. మల్లారెడ్డి, డివి రమణారెడ్డి సహా అనేక మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా మహబూబ్ అలీ



**అచ్చంపేట ,జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో మహబూబ్ అలీ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మహబూబ్ అలీ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కమిటీ ద్వారా ప్రతి సంవత్సరం సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, శివ స్వాములకు పండ్ల పంపిణీ, పీర్ల పండుగ సందర్భంగా భక్తులకు పానకం, గర్భిణీ స్త్రీలకు ఆటో ఉచిత సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశు, ఉస్మాను, అశు, జాంగిర్ చందు, కాజా, శ్రీనివాస్ చారి, ముస్తాక్, అఖిల్, నిరంజన్, అన్వర్, షబ్బీర్, హరి సింగ్, లక్ష్మయ్య, శంకర్, అశోక్, అక్బర్ జాన్, పాషా, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా మున్సిపల్ ఎన్నికల కోసం కంట్రోల్ రూములు ఏర్పాటు

**రంగారెడ్డి, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేయబడ్డాయి. ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదుల కోసం ప్రజలు ఈ కంట్రోల్ రూములను సంప్రదించవచ్చు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండి ఫిర్యాదులను నమోదు చేస్తారని ఆయన తెలిపారు.

**కంట్రోల్ రూమ్ నంబర్లు:**

ఆమనగల్ -- 9032305567
చేవెళ్ళ -- 9493321468
ఇబ్రహీంపట్నం -- 9032123653
మొయినాబాద్ -- 7661097839
షాద్ నగర్ -- 9182403236
శంకర్ పల్లి -- 7386755646

జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు--2026కు సంబంధించి ఏవైనా ఫిర్యాదుల కోసం ఈ నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 95 నామినేషన్ దాఖలు




**నల్లగొండ ,జనవరి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ పర్వం రెండో రోజు జోరుగా కొనసాగింది నామినేషన్ల ప్రక్రియలో భాగంగా గురువారం వివిధ పార్టీల నుండి 95 నామినేషన్ దాఖలు అయ్యాయి
భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సీ): 44నామినేషన్లు,
భారతీయ జనతా పార్టీ (బీజేపీ): 21 నామినేషన్లు,భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్): 18 నామినేషన్లు,ఏఐఎంఐఎం:1,ఆమ్ ఆద్మీ పార్టీ: 1,సిపిఎం: 1,ఇండిపెండెంట్ అభ్యర్థులు: 9,ఇతరులు: 2,మొత్తం నామినేషన్లు: 95 దాఖలు అయ్యాయని గడువు ముగియనుండటంతో అభ్యర్థుల తాకిడి పెరిగిందని నామినేషన్ల కోసం రిటర్నింగ్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లను చేశారని మున్సిపల్ కమిషనర్ బి .శరత్ చంద్ర తెలిపారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీలో 41 నామినేషన్ల పత్రాలు దాఖలు

**ఆమనగల్లు, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 15 వార్డుల దాని సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు ముగిసింది. మొత్తం 41 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ను ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వివిధ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## ఘనంగా రాజీవ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



**నర్సంపేట, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హన్మకొండ రాజీవ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు బాల్నే భరత్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత - మహేందర్ రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజు వాకింగ్ చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, బహిరంగ ప్రదేశాల్లో నడవడం వలన శరీరంలో విటమిన్ 'డి' స్థాయి పెరుగుతుందని తెలిపారు. కొత్త సంవత్సరంలో డైరీ ఆవిష్కరణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ రామచంద్ర రావు, ట్రెజరర్ శ్రీనివాసులు, కాలనీ డెవలప్మెంట్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, సెక్రటరీ నారాయణ, పుల్లూరి సుధాకర్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ వేముల సాంబయ్య, కె. శోభారాణి, బి. రాంచందర్, పి. ఉపేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.


## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**బల్మూరు, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బల్మూరు మండల పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. అనంతవరం, కొత్తపల్లి గ్రామాల్లో పాఠశాల నూతన భవనం, గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసి ప్రజలకు అభివృద్ధి పనులు అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యుడు నిరంజన్ గౌడ్, డీసీసీ కార్యదర్శి కషన్న యాదవ్, మాజీ సర్పంచులు నర్సింగరావు, ఎల్లికంటి శ్రీనివాసులు, మురళి, సర్పంచులు లక్ష్మమ్మ, రామచంద్రారెడ్డి, రాధాకృష్ణ, ఎల్లస్వామి, సురేష్, ఇందిరమ్మ, ఓబీసీ సెల్ అధ్యక్షుడు శివ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఖదీర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్, పద్మయ్య, ఏంఆర్ఓ శ్రీకాంత్, ఏంపీడీఓ రాఘవులు, మండల ఉపాధ్యక్షుడు మషన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 30 జనవరి 2026

## బీఆర్ఎస్ పార్టీ 5 వ వార్డు అభ్యర్థి పాపిశెట్టి రాము నామినేషన్ దాఖలు



**ఆమనగల్లు, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఐదవ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి పాపిశెట్టి రాము నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు హాజరై రాముకు మద్దతు తెలిపారు.

## వనదేవతలను దర్శించకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు.

-ఎలిగేడులో ఎమ్మెల్యే ఎత్తు బంగారం తూకం వేస్తున్న దృశ్యం.





**ఎలిగేడు, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మండలంలోని లాలపల్లి-ఎలిగేడు గ్రామాల మధ్యనున్న పెండ్లిపోరుగుట్ట వద్ద జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతరను గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సందర్శించి వనదేవతలను దర్శించుకున్నారు. ఈసంధర్భంగా మండల కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎత్తు బంగారం(బెల్లం)ను ఇచ్చారు. బంగారంను ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తలపై ఎత్తుకుని సమ్మక్క-సారలమ్మలకు సమర్పించారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు వనదేవతలకు మొక్కులు చెల్లించుకుని నియోజకవర్గ ఎల్లవేలల ప్రజలు సుఖంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, సింగిల్విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్ పర్సన్ మండిగ రేణుక రాజ నరసయ్య, సర్పంచులు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకటరెడ్డి, రంగు లత శ్రీనివాస్ గౌడ్, రమాదేవి, రాధా గంగ జమున, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు అర్చనపల్లి వెంకటేశ్వరరావు, బాలుసాని పరశురాముడు గౌడ్, బాసంపల్లి కొండయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

### మాడుగుల సీఐ వేణుగోపాల్



**మాడుగుల, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాడుగుల మండలం ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్, చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాడుగుల సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని పయనించాలని సూచించారు. చదువు అనేది జీవితాన్ని నిలబెట్టే శక్తి అని, తల్లిదండ్రుల శ్రమను, గురువుల గౌరవాన్ని, గ్రామం పేరును నిలబెట్టే విధంగా ప్రవర్తించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. చెడు వ్యసనాలు, ఆన్లైన్ బెట్టింగ్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, దాతలు ఇచ్చే ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని మంచి స్థాయిలో ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. తరువాత మాడుగుల ఎస్సై రాఘవేందర్, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందన, నర్మద, కరుణాకర్ రెడ్డి, రియాజుద్దీన్, జగన్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కక్షసాధింపు చర్య

### సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్, జనవరి 29 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కి సిట్ నోటీసులు జారీ చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్య అని రాష్ట్ర సర్పంచుల సంఘము మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం ఆమనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్ష నాయకులను వేధించడమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ కి పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రతీకారానికి పాల్పడుతోందని, చట్టం తన పని తాను చేసుకోవాలి గానీ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, నోటీసులతో పైచేయి సాధించాలనుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని తెలిపారు. సిట్ పేరిట జరుగుతున్న ఈ చర్యలు నిజాల వెలికితీత కోసం కాకుండా, రాజకీయ దురుద్దేశంతోనే జరుగుతున్నాయని ప్రజలు ఇప్పటికే గ్రహించారని, ఇలాంటి చర్యలతో కేసీఆర్ ప్రతిష్టను మసకబార్చలేరని, బీఆర్ఎస్ పార్టీని, ఉద్యమ స్ఫూర్తిని అణచివేయలేరని తెలియజేసారు. ప్రభుత్వం తక్షణమే ఈ రాజకీయ వేధింపులను నిలిపివేయాలని, చట్టాన్ని రాజకీయం చేయకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రజల తీర్పు తప్పించుకునేందుకు చేసే ఇలాంటి వికట ప్రయత్నాలకు తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ పంతు నాయక్,ఆమనగల్ మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా నిరంజన్ గౌడ్,ఆనంతుల సైదులు,బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వెంకటేష్, చక్రి,అహ్మద్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకంతో వ్యాపారం... కార్పొరేట్ దోపిడీ రాజ్యం!

### స్కీములు, ఇన్సూరెన్స్‌లు, ఆసుపత్రుల పేరుతో మధ్యతరగతి ఊపిరి పీల్చే హక్కే హరణం



ఉద్యోగం లేని నిరుద్యోగులకు, మధ్యతరగతి కుటుంబాల ఆశలకు ఆశ చూపిస్తూ కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రజల నమ్మకాన్నే పెట్టుబడిగా మార్చుకుంటున్నాయి. మంచి పేరున్న ప్రైవేటు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రమోటర్లు, ఏజెంట్లుగా నియమించుకొని వారి విశ్వసనీయతను ఆయుధంగా చేసుకుని "ఇంత కడితే అంత వస్తుంది -- అంత కడితే ఇంత వస్తుంది" అనే మాయాజాలంలోకి సామాన్య ప్రజలను లాగుతున్నాయి. ఇన్సూరెన్స్ స్కీములు, బైక్ స్కీములు, సోలార్ ప్రాజెక్టుల పేరుతో పెద్ద పెద్ద కలర్‌ఫుల్ బ్రోచర్లు ముద్రించి, వాటిపై ప్రధానమంత్రి, రాష్ట్రపతి చిత్రాలను సైతం అనధికారికంగా వినియోగిస్తూ ప్రజల్లో నమ్మకం పెంచుతున్నారు. సినీ నటులు, సీరియల్ నటులతో ప్రకటనలు ఇప్పించి గుర్తింపు పొందిన సంస్థలుగా చలామణి అవుతూ కొంతకాలం తరువాత ఒక్కసారిగా జెండా ఎత్తేసే కంపెనీలు పెరిగిపోతున్నాయి.

ఇక కార్పొరేట్ ఆసుపత్రుల వ్యవస్థ మరింత భయంకరంగా మారింది. "ఇన్సూరెన్స్ ఉంది కదా" అనే నమ్మకంతో మధ్యతరగతి కుటుంబాలు పెద్ద ఆసుపత్రుల వైపు పరుగులు పెడుతున్నాయి. క్యాష్‌లెస్ ట్రీట్మెంట్, రీయింబర్స్‌మెంట్ పేరుతో మొదట ఆకర్షణీయంగా వ్యవహరించి, కొంత మొత్తాన్ని ముందుగా కట్టించుకొని ఖరీదైన చికిత్సలు మొదలుపెడుతున్నారు. మెరిసే గోడలు, తల తల మెరిసే లైట్లు, పెద్ద లిఫ్ట్ రూములు, స్టార్ హోటల్‌లను తలపించే ఆర్భాటం మధ్య నిజంగా లోపల ఏం జరుగుతుందో ఆ భగవంతుడికే తెలియాలి. ప్లాస్టిక్ ప్లేట్లలో అన్నం, ప్లాస్టిక్ కవర్లలో పాలు అందిస్తూ 'అద్భుత చికిత్స' అనే ముసుగులో కుటుంబ సభ్యులను ఆర్థికంగా పూర్తిగా చితికిస్తున్నారు. సొమ్ములు కట్టి, సొమ్మసిల్లే వరకు పేషెంట్ల కుటుంబాలు నానా యాతన పడుతున్నాయి. ఒకప్పుడు "కోటీశ్వరులకే పెద్ద జబ్బులు వస్తాయి" అనేవారు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. కష్టపడి బ్రతికే మధ్యతరగతి, కిందిస్థాయి ప్రజలే అనారోగ్యాలకు, ఆర్థిక మోసాలకు బలవుతున్నారు. ఫైనాన్స్, ఇన్సూరెన్స్, బ్యాంకులు, పాఠశాలలు -- ప్రతి వ్యవస్థలో మధ్యతరగతి మనిషి నలిగిపోతున్నాడు. ఈ దోపిడీ వ్యవస్థలో కష్టపడి బ్రతికే వాడే తప్పు చేసినవాడిగా మారుతున్నాడు. నిజాయితీగా సంపాదించిన డబ్బు కార్పొరేట్ గోడల్లో కలిసిపోతోంది. ప్రశ్న అడిగితే ఒప్పందాలు చూపిస్తారు, గొంతెత్తితే భయపెడతారు, నోరు తెరిస్తే న్యాయపోరాటం పేరుతో సంవత్సరాలు తిప్పుతారు. సూటు--బూట్లు వేసుకున్నవాళ్లే దేవుళ్లలా మారిన ఈ వ్యవస్థలో నిజమైన దేవుడు ఎక్కడ ఉన్నాడో సామాన్యుడికి అర్థం కావడం లేదు. "ఉన్నావా దేవుడా?" అనే ప్రశ్నే నేటి సమాజపు అరుపు. కష్టపడే వాడికి ఆరోగ్యమైన జీవితం దక్కుతుందా? లేక కార్పొరేట్ దోపిడీకి బలవ్వడమే అతని విధి అవుతుందా? అన్న సందేహం ప్రజల్లో తీవ్రంగా వ్యక్తమవుతోంది. ఇది వ్యక్తిగత మోసం కాదు... ఇది ఒక వ్యవస్థాత్మక దోపిడీ. ఇవాళ స్కీమ్, రేపు ఆసుపత్రి, ఎల్లుండి విద్య -- ఇలా ప్రతి రంగం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్తే సామాన్యుడి భవిష్యత్తే ప్రశ్నార్థకమవుతుంది. ప్రభుత్వాలు మౌనంగా ఉంటే, నియంత్రణ సంస్థలు కళ్లుమూస్తే ప్రజలే శాశ్వతంగా నష్టపోతారు.

నమ్మకం కోల్పోయిన సమాజంలో డబ్బు మాత్రమే మిగులుతుంది... మనుషులుకాదు.

(కథనం : గంగవరం రామకృష్ణారెడ్డి)
(జర్నలిస్ట్ / రచయిత)



## తొమ్మిదో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా శారద శేఖర్ నామినేషన్ దాఖలు



**కల్వకుర్తి,జనవరి 29( నీలగిరి ఎక్స్ ప్రెస్)** : కల్వకుర్తి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని9 వార్డు స్వతంత్ర అభ్యర్థిగా శారదా శేఖర్, నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర శారద శేఖర్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించడంతో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. తొమ్మిదో వార్డుకు సంబంధించిన పలువురు నాయకులు శారద శేఖర్ తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగింది.

## బిజెపి పార్టీ 15వ వార్డు అభ్యర్థి కండె సీతారాములమ్మ నామినేషన్



**ఆమనగల్లు, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. 15వ వార్డు బిజెపి అభ్యర్థి కండె సీతారాములమ్మ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ శ్రేణులు నినాదాలతో మున్సిపల్ పరిసరాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు మద్దతు చూస్తుంటే గెలుపు ఖాయమని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# మానసిక ఉల్లాసానికి శారీరక ధృడత్వానికి క్రీడలు దోహదం

**-మంచాల సీఐ మధు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**
**-ఆరుట్లలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం**



**మంచాల , జనవరి29 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానసిక ఉల్లాసానికి శారీరక ధ్రుడత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని మంచాల సీఐ మధు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ఆరుట్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగల పరమేష్ , చీమర్ల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామస్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ .... క్రీడలతో శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా క్రీడల్లో విద్యలో రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ,వార్డు మెంబర్లు ఎండీ ఇమ్రాన్ , అనంగల్ల జగన్నాధం, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం ,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు నూకం బాలరాజు, చిందంశ్రీశైలం , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి , నాయకులు చీమల జంగయ్య, మంద రవీందర్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య , మార సురేష్ , అంతటి రాజు గౌడ్, వెదిరే రమణారెడ్డి, రావుల భాషయ్య, ఎన్నిదుల సురేష్ ,మానిపాటి వెంకటేష్ రావుల, మహేష్ రావుల, రాఘవ ,బుట్టి కృష్ణ ,కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, వస్పరి కుమార్ ,దాసరమోని అశోక్ ,ఆమంచ జగన్, భాస్కర్ రైనా ,జిలమోని శ్రీనివాస్, చెనమోని శంకర్, పాండాల శ్రీనివాస్ ,మాణిపాటి బుగ్గరాములు, పూజరి ప్రభాకర్, ఆర్ల శ్రీకాంత్ ,ఎండి అశ్రఫ్ ,నూకం మల్లేష్ ,ఆర్ల బీరుమల్లేష్ ,ఆడెపు మధు ,దండ వెంకన్న, అంతటి కృష్ణ , ఎన్నిదుల మధు, మారగోని శివ ,గౌరిగే కృష్ణ , గుడ్డిమల్ల గిరిప్రసాద్ , తవిటి యాదగిరి, దూసరి రాజు ,పంబాల శివ కుమార్ , సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పం,పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే

**- ఓయూ నుండి పీహెచ్డీ పట్టా పొందిన డాక్టర్ స్వప్న నూనె.**




**దేవరకొండ జనవరి 29. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
సాధించాలన్న సంకల్పం, పట్టుదల ఉంటే ఎన్ని అవరోధాలు ఎదురైన లక్ష్యాన్ని అడ్డుకోలేవు అని డా.స్వప్న నూనె అన్నారు. నల్లగొండ జిల్లా డిండి మండలం గోనకోల్ గ్రామానికి చెందిన డాక్టర్ నూనె స్వప్న,అనేక అవరోధాలు, పేదరికం ఎదుర్కొని గ్రామీణ ప్రాంతం నుండి అత్యంత ప్రతిష్టాత్మకమైన వందేళ్ళ ఓయూలో డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్లో సీనియర్ ప్రొఫెసర్ వెంకటయ్య సార్ పర్యవేక్షణలో "ఇంపాక్ట్ మైక్రో ఫైనాన్స్ ఆన్ ఎంపవర్మెంట్ ఆఫ్ ది రూరల్ విమెన్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్డి పట్టా పొందింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంటర్ ,డిగ్రీ ,పీజీ అంతా సంక్షేమ హాస్టల్లో చదువుకుంటూ ఫీజులు,పుస్తకాలు కొనుక్కోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొనేది వీటి కొరకు ట్యూషన్ లు చెప్పుతూ తన విద్యాభ్యాసం కొనసాగించింది. "మహిళలు సాధించిన అభివృద్ధిని బట్టి సమాజం ఎంత అభివృద్ధి చెందిందో అంచనా వేయగలం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచమంతా ఆర్థికంగా అభివృద్ధిలో దూసుకుపోతుంటే నేటికీ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడంలో వెనుకంజలో ఉన్నారు. కావున మహిళలను ఆర్థికంగా బలపరచడానికి స్వయం సహాయక సంఘాలు,మైక్రో ఫైనాన్స్ బ్యాంకులో రుణాల సౌకర్యం కలదు కానీ చాలా వరకు గ్రామీణ ప్రాంతాల మహిళలు అవగాహన లేకపోవడంతో వెనుకబడి పోతున్నారు. రుణాల ద్వారా మహిళలు ఏ విధంగా అభివృద్ధి చెందుతారు అనేది నా పరిశోధన ద్వారా తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా మహిళలకు నాయకత్వ లక్షణాలు, రుణాల ద్వారా చిన్న చిన్న వ్యాపారాలను నిర్వహిస్తూ సొంత అనుభవంతో చక్కటి ఆర్థిక ప్రణాళికలను పాటించి ఆర్థికంగా భద్రత పొంది ఉన్నత వ్యాపారులుగా స్థిరపడుతున్నారు ,అదేవిధంగా వారిలో ఆత్మవిశ్వాసం , సొంత నిర్ణయాలు తీసుకునే శక్తి పెరుగుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మరింత శక్తివంతంగా తయారవుతున్నారు మహిళలు ఆర్థికంగా,సాధికారతతోనే రాష్ట్ర ,దేశాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

**మహిళల అభివృద్ధియే దేశ అభివృద్ధి.**

నా పరిశోధనకు సహకరించిన మా అమ్మ నాన్నలకు
మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.
ధన్యవాదాలు తో
డా. స్వప్న నూనె
9573723000.

# ఘనంగా భీష్మ ఏకాదశి కార్యక్రమం



**వెల్దండ, జనవరి 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విష్ణు సహస్రనామాలు ఉద్భవించిన పుణ్యదినం, భీష్ముడు మోక్షం పొందిన దినం కావున ఈ వేడుకను నిర్వాహకులు పిల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్దండ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ఉప సర్పంచ్ బసన్మోని శ్రీను, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ విజేందర్ రెడ్డి, తాటికొండ కృష్ణ రెడ్డి, జగిలి యాదగిరి, నిర్వాహ సభ్యులు క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొయ్యల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూసేకరణపై కలెక్టర్ సమీక్ష




**నాగర్‌కర్నూల్, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
:నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో 167కే జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన చివరి దశ భూసేకరణ పనులపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, అదనపు కలెక్టర్ పి. అమరేందర్‌తో కలిసి భూసేకరణ పురోగతి, పరిహార చెల్లింపులపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మానవీయ కోణంలో లాభాలు వివరించి, జాప్యం లేకుండా భూసేకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రెవిన్యూ, జాతీయ రహదారి అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులతో మాట్లాడి వారి ప్రయోజనాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూసేకరణ నోటిఫికేషన్లు, పరిహారం, అవార్డుల ఖరారు అంశాలపై కూడా సమీక్ష జరిగింది. కార్యక్రమంలో ఆదిత్య ధర్ త్రివేది, ఈఈ, ఆర్వోలు, ఓఆర్టీ, హెచ్, కొల్లాపూర్ ఆర్డీవోలు సురేష్, బన్సీలాల్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన సమ్మక్క. మొక్కులు చెల్లించుకున్న భక్తులు.



సమ్మక్కను గద్దపై తీసుకువచ్చిన కోయ పూజారులు




మొక్కులు చెల్లించుకున్న పెద్దపల్లి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజ నరసయ్య.

**ఎలిగేడు, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:మండలంలోని లాలపల్లి-ఎలిగేడు గ్రామాల మధ్య పెండ్లి పోరుగుట్ట వద్ద జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం సమ్మక్కను కోయపూజారులచే డప్పు, చప్పుళ్లు, మహిళల పూనకాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో గద్దెపైకి తీసువచ్చి ప్రతిష్ఠించారు. సమ్మక్క గద్దెపైకి రావంతో భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమలు. ఒడి బియ్యంనుపోసి బంగారం(బెల్లం)ను సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. జాతర, భక్తుల సౌకర్యాలపై తహీల్దార్ యాకయ్య, ఎంపీడీవో బాస్కర్రావు, పంచాయతీ కార్యదర్శి అంజలిలు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకట్రెడ్డి, రంగు లత-శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మెన్ గోపు విజయబాస్కర్రెడ్డి, ఎలిగేడు ఉపసర్పంచ్ ముంజం నరేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాగర్, ఉపాధ్యక్షులు అడ్డగుంట రవి గౌడ్ , కోశాధికారి కుమార్ యాదవ్ ,వైస్ చైర్పర్సన్ మండిగ రేణుక-రాయనర్సయ్య, మాజీ సింగిల్విండో చైర్మన్. నరహరి సుధాకర్ రెడ్డి ఉత్సవ కమీటీ సభ్యులు. భక్తులు, ఎలిగేడు.లాలపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చెస్ ఛాంపియన్షిప్ కు ఎంపికైన వినీల.



**ఎలిగేడు, జనవరి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి వినీల హైదరాబాదులోని జేఎన్టీయూ లో గురువారం జరిగిన ఇంటర్ యూనివర్సిటీ చదరంగం పోటీలో పాల్గొని ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చెస్ ఛాంపియన్షిప్ ఉమెన్ 2025 ---26 చదరంగం పోటీలకు ఎంపికయింది. ఎంపికైన వినీల వచ్చే నెలలో ఆంధ్రప్రదేశ్ గీతం యూనివర్సిటీ విశాఖపట్నంలో జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలలో ఆడనున్నది. ఎంపికైన వినిలను పలువురు గ్రామస్తులు అభినందించారు.

# ప్రాణాలు కాపాడిన పోలీసులు



**ఎలిగేడు, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల పరిధిలో ఉన్నటువంటి డి86 ఎస్సారెస్పీ ప్రధాన కాలువలో పడిన వ్యక్తిని ఏఎస్ఐ లు శ్రావణ్ కుమార్ ,శ్రీనివాస్ లు తమ పోలీస్ సిబ్బందితో కలిసి ప్రాణాలను కాపాడారు. ఏఎస్ఐ లు తెలిపిన వివరాల ప్రకారం ఎలిగేడు గ్రామానికి చెందిన ఇందారపు నారాయణ ప్రమాదవశాస్తూ ఎస్ఆర్ఎస్పీ కాలువలో పడి వరద ప్రవాహానికి కొట్టుకుపోతున్నాడని వారు తెలిపారు. పెట్రోలింగ్ లో భాగంగా పోలీస్ వాహనంలో వెళుతున్న క్రమంలో డి 86 ప్రధాన కాలువలో వ్యక్తి కొట్టుకు రావడం చూసిన వెంటనే తమ సిబ్బందిని అప్రమత్తం చేసి తాడు సహాయంతో ఆ వ్యక్తిని బయటకు తీయడం జరిగిందని వారు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన సదరు వ్యక్తికి వైద్యం అందించినట్లు వారు తెలిపారు. జరిగిన సంఘటన వివరాలను కుటుంబ సభ్యులకు తెలుపగా కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ లో చేరిన పాపిశెట్టి రాము



**ఆమనగల్లు, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము గత సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా కల్వకుర్తి నియోజకవర్గంలో అనేక ప్రజాసేవలు విద్యారంగంలో పేద ప్రజలను విద్యార్థులను ఆదుకుంటూ ముందుకు సాగుతున్నారు. గురువారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రంగప్రవేశం చేశారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ ఇన్చార్జి రజిని సాయిచంద్, పత్య నాయక్, గంప వెంకటేష్,నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**ఆమనగల్లు, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ సందర్శించారు. ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధం చేసిన హెల్ప్ డెస్క్, రిటర్నింగ్ అధికారుల గదులు, ఎన్నికల సామాగ్రి,పంపిణీ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. నామినేషన్ల సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఓట్ల లెక్కింపు రోజుల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ఎస్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గుర్రం కేశవులు





**ఆమనగల్లు, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుర్రం కేశవులు గురువారం ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ శ్రేణుల నినాదాలతో పరిసర ప్రాంతాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు హాజరై కేశవులకు మద్దతు తెలిపారు.

## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



**ఆమనగల్లు, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల ఊపందుకుంది.9 వ వార్డు స్వతంత్ర పార్టీ అభ్యర్థి కండె సాయి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధి తన లక్ష్యమని, అవకాశం ఇస్తే సస్యశ్యామలం చేస్తానని స్పష్టం చేశారు.

# పల్లె ప్రగతికి నూతన పాలకవర్గాలు కృషి చేయాలి




తెలంగాణ పల్లె పాలనలో కొత్త పాలక మండళ్లు ప్రమాణ స్వీకారం చేశాయి. ప్రజాస్వామ్యబద్ధమైన నూతన పాలక వర్గాలు( గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు) కొలువు తీరాయి.2 ఏళ్ల తర్వాత గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం వచ్చింది. గ్రామ రాజకీయాలలో కొత్త అధ్యాయం మొదలైంది. ప్రజలు ఎన్నుకున్న స్థానిక పాలకులు అధికారంలోకి వచ్చారు.

**పల్లెలో పాలన బాధ్యతలు స్వీకరించిన పాలకులు**

మహాత్మా గాంధీ భావించిన గ్రామ స్వరాజ్య సాధన సహకారం కావాలంటే గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామాన్ని స్వయం సమృద్ధి దిశగా అభివృద్ధి చేయాలి. గ్రామాల అభివృద్ధిపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. గ్రామాన్ని అన్ని రంగాల్లో స్వయం స్వమృద్ధి దిశగా తీర్చిద్దిదాలి.గ్రామఆర్థికపోషకత్వానికి పెద్దపీట వేయాలి. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నూతన సర్పంచులు వార్డు సభ్యులు పై ఉంది.

**గ్రామ పాలనలో పారదర్శనికత పాటించాలి**

గ్రామపాలనలో పారదర్శనికతను పాటించాలి. గ్రామనిధులు ఖర్చులు ప్రజలందరికీ తెలిసేలా నోటీసు బోర్డుపై ప్రకటించాలి.

**గ్రామపంచాయతీ పేరున వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి**

గ్రామపంచాయతీ పేరున వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి వార్డు సభ్యులకు గ్రామంలోని కుల సంఘాల బాధ్యులకు తల్లుల కమిటీ సభ్యులకు అంగన్వాడీ కేంద్రాలకు నీటి సంఘాల బాధ్యులకు వివిధ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు తెలిసే విధంగా వాట్సాప్ గ్రూప్ ను నిర్వహించాలి. వాడవాడలా ఉన్న సమస్యలను గ్రామ సర్పంచ్ కు పాలకవర్గానికి గ్రామ కార్యదర్శికి తెలిసే విధంగా నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

లివనరుల వినియోగం బిఆర్థిక స్వయం సమృద్ధిలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వివిధ గ్రామాభివృద్ధి పథకాల కు వస్తున్న నిధుల యొక్క లెక్కలు పథకాలలో పథకాలకు అర్హులైనటువంటి ప్రతి ఒకరికి ఫలితం చెందే విధంగా చూడాలి గ్రామీణ స్వయం సమృద్ధి కొరకు పాటుపడాలి గ్రామాల్లో లభించే వనరులను ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలి .సంపదను ఉత్పత్తి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి .పంచాయతీలు స్థానిక వనరులను వినియోగించి ఆదాయాన్ని పెంచుకోవాలి .

**వ్యవసాయం అనుబంధ రంగాల అభివృద్ధి**

గ్రామంలో నీటి సంఘాలు రైతు సంఘాల ద్వారా నేలల తీరును బట్టి పంటలు పండించే విధానాలపై ఆధునిక సేద్య పద్ధతులపై సేంద్రియ వ్యవసాయ విధానాలపై వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సభలు సమావేశాలు అవగాహన శిబిరాలు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉత్పాదకతను పెంచి రైతాంగ ఆర్థిక సంక్షేమానికి దోహదపడే పలు ప్రాజెక్టులను నిర్వహించడం. కోళ్ల పెంపకం పశు గణాభివృద్ధి గొర్రెల పెంపకం కోళ్ల పెంపకం పాల ఉత్పత్తి మల్బరీ తోటల పెంపకం ఉద్యానవనాల పెంపకం పూల తోటలు పండ్ల తోటల పెంచడంలో రైతులకు ఆధునిక శిక్షణ సౌకర్యాలను కల్పించడం ద్వారా గ్రామ ప్రజల ఆదాయాలను ఉపాధిని సృష్టించే ఉత్పత్తి ఉత్పాదక ఆర్థిక కార్యక్రమాలను పెంచే పథకాల అమలుకు కృషి చేయాలి

భూసార పరిరక్షణ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం

ఉపాధి హామీ పథకాల అమలు

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మున్నగునవి

ప్రోత్సహించడం గ్రామీణ వికాసం కోసం అభివృద్ధి పథకాలను సూక్ష్మ స్థాయి ప్రణాళికల రూపకల్పన చేయాలి.

**గ్రామీణ కుటీర పరిశ్రమల ప్రోత్సాహం**

స్థానిక కుటీర పరిశ్రమల స్థాపన చేతివృత్తుల ఆదరణ వాటి ఉత్పత్తులను ప్రోత్సహించడం మార్కెటింగ్ సౌకర్యాలు కల్పన ద్వారా ఆర్థిక పరిపోషకత్వానికి స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా ప్రోత్సహించాలి.

**గ్రామంలో మౌలిక సదుపాయాల ఏర్పాటు**

గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలి. రక్షిత మంచినీటి పథకాన్ని ప్రతి ఇంటికి చేర్చాలి .పారిశుధ్యం గ్రామంలో 100% బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ఉంచాలి. వీధి దీపాల కోసం విద్యుచ్ఛక్తి పై ఆధారపడకుండా సోలార్ విద్యుత్ శక్తిని సమకూర్చుకోవాలి.

విద్య ఆరోగ్య రంగాలను అభివృద్ధి చేయాల. ప్రజలకు ఇమ్యూనిటి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలి. ప్రతి నెలకు ఒక సారి ఆరోగ్య నిపుణుల ద్వారా ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి.ఆరోగ్య వసతులను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

**పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామంలో పర్యావరణ రక్షణకు పాటుపడాలి. పర్యావరణ రక్షణ కొరకుమొక్కలు నాటడం. నర్సరీల పెంపకం హరితహారం చెరువుల పునరుద్ధరణ ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల భూగర్భ జలాలపెంచడం .

**సామాజిక ఐక్యత కు పాటుపడాలి**

గ్రామసభను క్రమం తప్పకుండా నిర్వహించడం నూతన సర్పంచి వార్డ్ మెంబర్లు సామాజిక బాధ్యతా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పథకాలనురూపొందించాలి.

**గ్రామ ఐక్యతకు అభివృద్ధికి పాటుపడాలి**

కొత్తగా కొలువు తీరిన గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యులు కుల మత రాజకీయాల కతీతంగా గ్రామ ఐక్యత కొరకు పాటుపడాలి. సర్పంచ్ గ్రామ అభివృద్ధికి ఒక విజనరీగా వ్యవహరించాలి. అప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుంది.

**గ్రామీణ స్వచ్ఛతబి ప్రజల భాగస్వామ్యం**

గ్రామీణ స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి. తడి పొడి చెత్తకు ప్రత్యేక ఏర్పాటు చేయాలి. చెత్తను రోడ్డుపై వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి .గ్రామంలో ఉన్న ప్రజలు పన్నులు చెల్లించే విధంగా వారిలో సామాజిక బాధ్యతను మోటివేట్ చేయాలి. ఇంటి పన్ను నీటి పన్ను సకాలములో చెల్లించిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

ఆదాయం పెంచుకునే అంశాలను నిర్లక్ష్యం చేయరాదు. వచ్చిన ఆదాయంతో మౌలికసౌకర్యాలను విస్తరించాలి .

**సామాజిక ఆస్తులను రక్షించాలి**

గ్రామంలోని సామాజిక ఆస్తులు రక్షించాలి .అడవులు గుట్టలు చెరువులు బడులు పార్కులు మున్నగు వాటిని రక్షించాలి.

"నా గ్రామం నా బాధ్యత అనేది నినాదం "కాకుండా విధానం కావాలిలి

నా గ్రామం నా బాధ్యత అనేది నినాదం కాకుండా ప్రజల జీవన విధానంగా రూపకల్పన చేయాలి.

గ్రామం నాది అనే మానసిక భావన పౌరులందరిలో కలగాలి.


ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రజలు శ్రమదానంతో గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుకు రావాలి.

**కమిటీలలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలి**

విద్యా కమిటీ ఆరోగ్య కమిటీలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలి. నా గ్రామం నా బాధ్యత అనేది నిదానంగా కాకుండా పౌర విధానంగా కొనసాగాలి. అభివృద్ధి కాంక్ష ప్రజల్లో కల్పించినప్పుడే గ్రామీణ స్వరాజ్యం సిద్ధిస్తుంది. అప్పుడే గ్రామీణ అభివృద్ధి జరుగుతుంది. కాబట్టి అంకితభావంతో అభివృద్ధి దిశగా కొత్త సర్పంచులు నూతన విధానాలతో గ్రామీణ అభివృద్ధిలో నూతన ఉరవడితో పాలనను ప్రారంభిస్తారని ఆశిద్దాం.

పల్లెల్లో పేరుకుపోయిన సమస్యలు పారిశుధ్యం తాగునీటి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచి రాబోయే వేసవి కాలం నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి తక్షణమే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంలో విజయం సాధిస్తాయని ఆశిద్దాం.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
హైదరాబాద్9440245771



# కేసీఆర్ పై నోటీసులు సరైన పద్ధతి కాదు -- విజితా రెడ్డి

**వెల్దండ, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండలో జరిగిన పత్రికా సమావేశంలో కల్వకుర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తెలంగాణ ఉద్యమ నాయకురాలు డాక్టర్ విజితా రెడ్డి ఘాటుగా స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం అనవసరమని, రెండేళ్ల క్రితం నమోదు చేసిన కేసులను ఇప్పుడు లేవనెత్తడం సీరియల్‌లా అనిపిస్తోందని ఆమె విమర్శించారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంలో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం ద్వారా ప్రజల



మనోధైర్యాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని, కానీ కేసీఆర్ భయపడే వ్యక్తి కాదని విజితా రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు రోడ్లపైకి వచ్చి తగిన సమాధానం ఇస్తారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాకుండా చేస్తామని ఆమె పేర్కొన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని విజితా రెడ్డి హెచ్చరించారు.

# పేదలతిరుపతిగా పేరొందిన మన్యంకొండ పుణ్యక్షేత్రం !

నెలరోజులపాటు జరిగే మన్యంకొండ శ్రీ వెంకటేశ్వరస్వామి క్షేత్రం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.జనవరి 28 బుధవారం నుండి వేడుకలు ప్రారంభమయ్యి మొదటిరోజు గజవాహన సేవ అనంతరం కోటకదిర గ్రామంలోని అళహరి వంశస్తుల ఇంటినుండి స్వామి,అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కొండపైకి తీసుకరానున్నారు.29 గురువారం రోజున హంసవాహన సేవ,30 శుక్రవారం రోజున సూర్యప్రభ వాహనసేవ,31 శనివారం రోజున ప్రభోత్సవం,ఫిబ్రవరి 1న ఆదివారం రోజున అర్ధరాత్రి రథోత్సవం నిర్వహించి,2న సోమవారం రోజున అశ్వవాహన సేవ,ద్వితియ ప్రభోత్సవం,3న మంగళవారం రోజున వసంతోత్సవం,శేషవాహన సేవ,శ్రీవారి దర్బారు జరిపి ఆ తర్వాత నెలరోజులపాటు జాతర జరుగనుంది.మహాశివరాత్రి తర్వాత కొండమీదకు చేర్చిన ఉత్సవ విగ్రహాలను తిరిగి కోటకదిరకు తీసుకవచ్చి యథాస్థానంలో ప్రతిష్టించి,మార్చి 1న అలివేలు మంగతాయారు బ్రహ్మోత్సవాలు ప్రారంభంచేసి అదేరోజు అంకురార్పణచేయడం,2న ద్వజారోహణం,దేవతాహ్వానం,3న గరుడవాహన సేవ,విమాన రథోత్సవం,4న అశ్వవాహన సేవ మరియు చివరగా 5న పూర్ణాహుతి,వసంతోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

రెక్కలకష్టంతో పనిచేసి పంట చేతికొచ్చాక ఏడాదికొకసారి జరుపుకునే జాతరలవల్ల ఎంతో ఉపశమనంతో పాటు మన సంస్కృతి,ఆచార సాంప్రదాయాలకు అద్దం పట్టినట్లుగా ఉంటుంది.అలాగే తిరుపతి దేవస్థానం గురించి అందరికి తెలిసిందే.కానీ అక్కడ నెలకొన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలంటే అధికఖర్చుతో కూడుకుని ఉండటం పేదలకు ఒకింత కష్టతరమే.అందుకే పేదలకోసం శ్రీ వెంకటేశ్వరస్వామి రెండవతిరుపతిగా భావించే మన్యంకొండపై వెలిసారని ఇక్కడి ప్రజల నమ్మకం.అందువల్ల ఇక్కడికివచ్చి ఆయనను దర్శించుకోవడానికి ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలేగాకుండా తెలంగాణ నలుమూలలనుండి అలాగే ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,మహారాష్ట్ర నుండి ప్రజలు రావడం విశేషం.

**చారిత్రిక నేపథ్యం :**
బీజాపూర్ మరియు హైదరాబాద్ సుబేదార్ అయినటువంటి నిజాంరాజు బిక్ష్ ఖాన్ 18వ శతాబ్దం ప్రారంభంలో (1706) హైదరాబాద్ రాష్ట్రాన్ని ఏర్పాటుచేశాడు.అప్పుడు మహబూబ్ నగర్ జిల్లా నిజాంపాలనలోకి వెళ్ళింది.ఈ ప్రాంతాన్ని పరిపాలించిన మహబూబ్ ఖాన్ రాజు మూలంగానే మహబూబ్ నగర్ గా పేరు వాడుకలోకి వచ్చిందని ప్రజల విశ్వాసం.మహబూబ్ నగర్ పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలోనున్న మన్యంకొండ అనే ప్రాంతం జిల్లాలోనే ప్రముఖ దర్శనీయకేంద్రంగా పేరొంది,జిల్లాప్రజల ఇలవేల్పుగా కొలువబడే శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం కొలువైందని ప్రజల విశ్వాసం.దీనినే ద్వితియ తిరుపతి మరియు పేదల తిరుపతిగా వ్యవహరిస్తారు.ఆపదలో ఉన్నప్రజలను కాపాడుతుందని,భక్తుల కోరికలను తీరుస్తుందని ప్రజలు నమ్మడం జరుగుతుంది.

**మన్యంకొండ క్షేత్ర మహాత్యము :**
ప్రకృతిసిద్ధమైన కొండలపైన గల గుహలలో కొంతమంది మునీశ్వరులు భక్తులను అనుగ్రహించడానికి లోక కళ్యాణార్థమై తపస్సు చేయుచుండగా ఈ యుగారంభంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారు ఆది శేషావతార రూపంలోగల రాతి గుహలలో స్వయం వ్యక్తమై (వెలసి) యున్నారు.మహానుబాభావులైన సిద్ధ పురుషులు,మునీశ్వరులు తపస్సుచేయడం వలన మునులకొండగా వాడుకలోకివచ్చి కాలక్రమేణా మన్యంకొండగా రూపాంతరం చెంది ఆ పేరుతోనే పిల్వబడుతున్నదని చరిత్ర ద్వారా తెలుస్తుంది.

**భాగవతోత్తములు :**
మన్యంకొండపై ఎందరో మహానుభావులు తపస్సిద్ధులైనారు,కొందరు పూర్వజ్ఞాన సంపన్నులు కూడా యున్నారు.భజన చేయువారిని చూశారని,ఇటువంటి మహనుభావులలో శ్రీ నరసింహ్మ యోగి,శ్రీ ఎత్తెపు రామయోగి,శ్రీ కాశీరాములు,శ్రీ వీరప్పయ్య,శ్రీ హనుమద్దాసులు మొదలైన పూర్వజ్ఞాన సంపన్నులు తపస్సుచేసిన గుహలు ఇప్పటికి ఇక్కడగలవు.ఇందులో ముఖ్యులు శ్రీ ఎత్తెపు రామయోగి మరియు శ్రీ హనుమద్దాసులు.మన్యంకొండలో వివిధ ప్రముఖ దర్శనీయ స్థలాలు కనివిని ఎరుగని స్థితిలో దర్శనమిస్తాయి.అందులో కొన్నింటిని ఈ క్రింది విదంగా పేర్కొనవచ్చును.

1.చెయ్యని పాదములు
2.తవ్వని కోనేరు
3.కట్టని గుడి
4.ఉలి ముట్టని స్వామీ




కొండపై మనుషుల ప్రమేయం లేకుండానే చెయ్యని పాదాలు ఏర్పడ్డాయి.బండను త్రవ్వకుండానే కోనేరు ఏర్పడింది.పెద్దపెద్ద నాలుగు బండలతో మనుషులు కట్టని గుడి ఏర్పడి,అందులోనున్న శిలపై మనుషులు చెక్కకుండనే స్వామివారి ప్రతిమ ఏర్పడడం గమనార్హం.

**అళహరి వంశీయుల కృషి :**
శ్రీరంగం సమీపంలో గల అళహరిగ్రామ నివాసి అయిన శ్రీ అళహరి కేశవయ్య నిద్రిస్తుండగా కలలో శ్రీ శ్రీనివాసుడు దర్శనమిచ్చి కృష్ణానది తీరప్రాంతంలో గల (మునులకొండ) మన్యంకొండపై నేను వెలసియున్నాను.నివ్వు వెంటనే వెళ్ళి నిత్యవిధి సేవాకార్యక్రమములు నిర్వహించవలసినిదిగా ఆదేశించి అదృశ్యమయ్యారంట.శ్రీ అళహరి కేశవయ్య గారు మేల్కొని స్వామివారి ఆజ్ఞప్రకారం వెంటనే కుటుంబసమేతముగా మన్యంకొండ సమీపంలోని కోట కదిరగ్రామం వచ్చి స్థిరపడి కొండపైన గల స్వామివారికి సేవచేయడం ఆరంభించారు.శ్రీ అళహరి కేశవయ్య గారు కూడా దక్షిణాదిలోగల అన్ని దివ్యక్షేత్రాలు దర్శించి తరించిన మహానుభావుడు. ఒకానొకరోజు సమీపంలో గల కృష్ణానదిలో స్నానం చేయుచు గొంతువరకు నీటిలోయుండి,సూర్య భగవానునికి దోసిటిలో అర్ఘ్యము వదులుచున్న సమీపంలో చెక్కని శిలా రూపంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామీ ప్రతిమ నదిలో అలల ద్వారా వచ్చి శ్రీ కేశవయ్యగారి దోసిలిలో నిలిచిందట.నదిలో నుండి వచ్చి దోసిలిలో నిలిచిన విగ్రహమును,పరిశీలించగా,శ్రీ శ్రీనివాసునిగా గుర్తించి స్వామీ ప్రతిమను తీసుకవచ్చి మన్యకొండపై శేషసాయి రూపంలోగల గుహలో ప్రతిష్టించి,నిత్య ధూప దాప నైవేద్యములతో స్వామిని ఆరాధించడం మొదలుపెట్టారు.స్వామీ ముందుగల మండపములో ఆంజనేయ,గరుడాళ్వారు విగ్రహములను ప్రతిష్టించారు.ఈ కొండపై శివకేశవులకు ఎలాంటి భేదములేదు.కేశవుడు సహస్ర శిరస్సులు కల శేషాద్రిపై శ్రీ లక్ష్మీదేవి సమేతముగా వెలయగా,శివుడు శ్రీ పార్వతీ దేవి సమేతుడై హిమగిరులయందు వెలసినట్టు తెలియుచున్నది.

క్షేత్ర పాలకుడు వీరభద్ర స్వామీ సన్నిధిలో స్వామివారి పాదములు,మునులకొండ,జువి తీర్థములు,సందిదోన మునుల గుహలు నెలకొని ఉన్నాయి. ఇప్పటికి వాటిని ఇక్కడ చూడవచ్చును.శ్రీ రామయోగి చెప్పిన గుర్తుల ఆధారముగా హనుమదాసుల వారు జన్మించారట.వారికీ మైసూరు లక్ష్మాంబ గారిచే గురూపదేశము జరిగి,తర్వాత హనుమద్దాసుల వారికీ భద్రాచలంలో శ్రీ రాములవారి సన్నిధిలో రామతారక ఉపదేశము జరిగి,ప్రహ్లాదుని లక్షణములు కలిగియుండి భగవంతునియందు భక్తితో దినదినాభివృద్ధి చెందారు.స్వామివారిని అనేక విధములుగా కీర్తించినట్లు. శ్రీ హనుమద్దాసులవారు కీర్తించిపాడిన భజనకీర్తనల పుస్తకము అచ్చువేయబడి పామర జనుల పఘించి కీర్తించుటకు అందుబాటులో కలదు.ఇంకా వారు వాడిన 'తాంబూరా' స్వామీ సన్నిధిలో గలదు.శ్రీ హనుమద్దాసులవారు,స్వామీ ఆజ్ఞమేరకు మన్యంకొండను రెండవ తిరుపతిగా ప్రచారం చేసి భక్తుల హృదయాలలో భక్తి విశ్వాసములు పెంపొందించినట్లు చారిత్రిక విశ్వాసం.

అభిషేకము గురించి కోనేరు త్రవ్వతుండగా కోనేరులో బండ పడటంతో.ఒంటికాలుపై ఏకదీక్షతో భజనచేయగా బండపగిలి నీరు ఉద్భవించిదట.తర్వాత శ్రీ అళహరి రామయ్యగారు వంశపారపర్య ధర్మకర్తగా దేవాలయమును ఎంతగానో అభివృద్ధి చేశాడు.ఆగమశాస్త్ర ప్రకారముగా దేవాలయ రాజ్య గోపురము,ప్రహరీ గోడలు,యాత్రికులు బసచేయుటకు సత్రములు నిర్మించిరి.మంచినీటి వసతి,విద్యుత్ దీపాలంకారము భక్తులు దేవాలయమునకు సునాయాసముగా వాహనములపై,కాలినడక చేరుకొను నిమిత్తము ఘాట్ రోడ్డు వేయించినారు. హనుమద్దాసులవారి ఆజ్ఞమేరకు దిగువ కొండలో అలివేలు మంగమ్మగారి ఆలయం కట్టించారు.శ్రీ స్వామీ వారి స్వప్న ఆజ్ఞమేరకు ఉత్సవ మూర్తులను తిరుపతి నుండి తీసుకోని వచ్చారు.స్వామివారికి వెండి,బంగారు ఆభరణములు మరియు ఆరాధన పాత్రలు చేయించారు.వారి కుటుంబీకులు వంశపారంపర్య ధర్మకర్తలుగా దేవాలయ అభివృద్ధికి పాటుపడుచున్నారు.ఈ విదంగా ఏడు తరాలుగా అళహరి వంశీయులు స్వామివారి సేవలో తరిస్తున్నారు.ప్రభుత్వం సైతం భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి కార్యక్రమాలకు పూనుకోవడం శుభసూచికంగా భావించవచ్చు.

**ముగింపు :**
అడుగడుగున అప్రశాంతతకు క్షణం తీరిక లేకుండా గడుపుతున్న మానవాళి ఒక విధమైన ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపడానికి మారుతున్న క్రమాన్ని మనం గమనించవచ్చు .అలాగే ఈ విదంగా దినదినము ప్రజలలో దైవ భక్తి పెరుగుతుండడాన్ని మనం గమనించవచ్చు.ఇట్లాంటి సమయములో పర్యాటక శాఖవారు తగినశ్రద్ధ వహించి ఒకవైపు దేవాలయాలను మరోవైపు దేవాలయాల చుట్టూ వుండే పరిసరాలను ఆకర్షణీయంగా తయారు చేసినట్లయితే భక్తులసంఖ్య పెరగడంతోపాటు అధిక ఆదాయం సమకూరుతుంది.ఈ వచ్చిన ఆదాయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం ఏర్పడుతుంది.కావున ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకోని ఇలాంటి వారసత్వ ఆలయాలను అభివృద్ధిచేసి భక్తులకు అందుబాటులోకి తెస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.కావున ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయాలని ఆశిద్దాం.

**డా.పోలం సైదులు,**
**తిరుమలగిరి,వంగూర్ మండలం.**



## నేడు ఉపాధి హామీ కూలీలతో ఎమ్మెల్యే వంశీకృష్ణ సమావేశం

**ఉప్పునుంతల, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉప్పునుంతల మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు అంశంపై కూలీలతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పేద కూలీల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా వారికి అవగాహన కల్పించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కూలీలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, అలాగే మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం 8:30 గంటలకు స్థానిక రైతు వేదిక వద్దకు రావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పిలుపునిచ్చారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి

**అల్లగడ్డ జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు నియమాలను పాటించాలని పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు 37వ భద్రత రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు వాహనదారులు వ్యతిరేక ంగా వాహనాలు నడపరాదని హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అగ్నిమాపక అధికారి తదితరులు పాల్గొన్నారు






## ఓటీటీలోకి వచ్చేసిన వరుణ్ సందేశ్

# 'కానిస్టేబుల్'..స్ట్రీమింగ్ ఎక్కడంటే.!

యంగ్ హీరో వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో నటించిన ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'కానిస్టేబుల్' ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. గతేడాది అక్టోబరులో థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం తాజాగా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఈటీవీ విన్'లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శంకరపల్లి అనే గ్రామం చుట్టూ తిరుగుతుంది. వరుస హత్యలు ఆ ఊరిని వణికిస్తుంటాయి. ఈ క్రమంలోనే అక్కడ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కాశీ (వరుణ్ సందేశ్) మేనకోడలు కూడా దారుణ హత్యకు గురవుతుంది. తన సొంత మనిషిని కోల్పోయిన బాధలో ఉన్న కాశీ, ఆ సీరియల్ కిల్లర్ గుట్టును ఎలా రట్టు చేశాడు? ఆ హంతకుడి వెనుక ఉన్న అసలు రహస్యాలేమిటి? అనే ఉత్కంఠభరిత అంశాలతో ఈ చిత్రం రూపొందింది.




**అదిరే అందాలతో కవ్విస్తోన్న సీనియర్ హీరోయిన్ సదా..**




# ఆసక్తికరంగా 'శ్రీ చిదంబరం గారు' ట్రైలర్

## మెల్లకన్ను బాధను బలంగా చూపిస్తూ..

టాలీవుడ్ నుంచి మరో వినూత్న కథాంశంతో తెరకెక్కిన సినిమా రాబోతుంది. యువ నటీనటులతో 'శ్రీ చిదంబరం గారు' అంటూ ఈ చిత్రం రాబోతుండగా.. సాధారణంగా సినిమాల్లో శారీరక లోపాలను కేవలం హాస్యం కోసమే వాడుకుంటారు కానీ ఈ చిత్రంలో మెల్లకన్ను ఉన్న ఒక యువకుడు సమాజంలో ఎదుర్కొనే అవమానాలు, అతనిలో ఉండే ఇన్సెక్యూరిటీలు, అతని భావోద్వేగపూరితమైన ప్రేమకథను దర్శకుడు వినయ్ రత్నం చాలా హృద్యంగా ఆవిష్కరించారు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను 'ఉప్పెన', 'పెద్ది' చిత్రాల దర్శకుడు బుచ్చిబాబు సానా లాంచ్ చేసి చిత్ర యూనిట్‌ను అభినందించారు.మెల్లకన్ను కారణంగా తన లోపాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎప్పుడూ కళ్ళద్దాలు ధరించే కథానాయకుడు, ఒక అమ్మాయితో ప్రేమలో పడిన తర్వాత తన బలహీనతను ఎలా అధిగమించాడనేది ఈ సినిమా ప్రధానాంశం. హీరో వంశీ తుమ్మల ఈ పాత్ర కోసం ప్రత్యేకమైన మేనరిజమ్స్‌తో కష్టపడగా, సంధ్యా వశిష్ట కథానాయికగా ఆకట్టుకున్నారు. ఈ చిత్రం గురించి బుచ్చిబాబు మాట్లాడుతూ.. చిన్న చిన్న సమస్యలకే కుంగిపోయే నేటి యువతకు తమ లోపాన్నే బలంగా మార్చుకోవాలని చెప్పే ఒక నిజాయితీ గల స్ఫూర్తిదాయకమైన ప్రయత్నమని ప్రశంసించారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని చింతా వినీషా రెడ్డి మరియు చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించారు. చందు రవి సంగీతం అందించిన ఈ సినిమాలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి గారు ఒక పాట పాడటం విశేషం. "నీ లోపం నీకు బలహీనత కాకూడదు, అది నీ బలం అవ్వాలి" అనే చక్కని సందేశంతో వస్తున్న ఈ గ్రామీణ ప్రేమకథ ఫిబ్రవరి 6 ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



# రాధికకు ఆఫర్స్ రావడం లేదా.? లేక కావలనే బ్రేక్ తీసుకుంటుందా.?

నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి ఆడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ.తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాధ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి.మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది.టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది.

## ఒప్పుకోకుంటే లేచి పోదామనుకున్నం

## పెళ్లి వార్తలపై షికింగ్ విషయాలు చెప్పిన కీర్తి సురేశ్



'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది. పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.